



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com


సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 137 | ది. 31-7-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 137 | Date : 31-7-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'

● నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...



**శ్రీహరికోట, జూలై 30 (వార్తాప్రభ) :** నింగిలోకి నైసార్ ఉపగ్రహం.. షార్ నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్16 భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు.

# పెట్టుబడులతో రండి...అవకాశాలు అందుకోండి

● రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా వివరించిన సీఎం ● ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం ● పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామిక వేత్తలు ● సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు




**సింగపూర్,జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్..** మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్,పీసీసీ చీఫ్ ల భేటీ

● జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
● సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
● పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ



**హైదరాబాద్,జూలై 30 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

# సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

## -ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు







**సింగపూర్, జూలై 30 (వార్తాప్రభ) :** పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.

**నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు..** మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

# రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురు దెబ్బ

**అమరావతి ,జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. విశాఖపట్నం లో ఏర్పాటు చేయనున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కు 529 కోట్ల రూపాయల విలువైన 21.16 ఎకరాల ప్రభుత్వ భూమినీ కేవలం 99 పైసలకు అమ్మాలన్న ప్రభుత్వం నిర్ణయం పై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది, మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు కావడంతో భూమిని అమ్మాలన్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకుంది. రూ.529 కోట్ల రూపాయల విలువైన భూమిని కేవలం 99 పైసలకు అమ్మాలన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం ద్వారా సవాలు చేసిన సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్మెంటల్ రైట్స్ విశాఖపట్నం అధ్యక్షురాలు నక్క నమ్మి గ్రేస్ , జీవో నెంబర్ 7 ద్వారా వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని టీసీఎస్‌కు ఇవ్వటాన్ని తప్పు పట్టిన పిటిషనర్, ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ఈరోజు విచారణ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, రవి చీమలపాటి ధర్మాసనం వద్ద రూ.529 కోట్ల




రూపాయల విలువైన భూమిని కేవలం 99 పైసలకు అమ్మటం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఏపీఐఐసీ ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ రెగ్యులేషన్ నెంబర్ 11.3 ద్వారా కేవలం లీజుకు మాత్రమే అవకాశం ఉన్న చట్టాన్ని అధికమించి, ఒక్క ఇటుక రాయి కూడా వేయని కంపెనీకి సేల్ డీడ్ చేయటం చట్ట వ్యతిరేకం అని పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రేపు టీసీఎస్ కంపెనీ ఒక రూపాయి పెట్టుబడి పెట్టకపోయినా, ఒక ఉద్యోగం కల్పించక పోయినా, ఒక్కసారి సేల్ డీడ్ ద్వారా ల్యాండ్ బదలాయించిన తర్వాత తిరిగి తీసుకునే అధికారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుందని పిటిషనర్ పేర్కొన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాలతోనే ఈ ల్యాండ్ అలాట్మెంట్ జరిగింది అంటూ జడా శ్రవణ్ కుమార్ వినిపించారు. ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన స్పెషల్ గవర్నమెంట్ లీడర్ ప్రణతి. టిసిఎస్ కంపెనీకి తమ ప్రభుత్వ భూమిని అమ్మాలన్న ప్రతిపాదన లేదని ఇది కేవలం నామమాత్రపు ప్లీజ్ మాత్రమే అంటూ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలో లీజు అని ఎక్కడ పేర్కొనకపోవడం పలు అనుమానాలకి తావిస్తుందన్న ధర్మాసనం అభిప్రాయపడింది. జీవో తప్పులు తడకగా ఉందనీ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. భూమిని అమ్మడం లేదని కేవలం లీజ్ మాత్రమే అంటూ ప్రభుత్వం ప్రకటించిన కారణంగా తమ ఆదేశాలు ఇవ్వటం లేదని ధర్మాసనం పేర్కొంది.. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూ బదలాయింపులో తీసుకునే ఏ చర్యలు ఐనా ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం తదుపరి ఉత్తర్వులకు లోబడి ఉంటుందని తమ ఉత్తర్వుల్లో స్పష్టంగా ధర్మాసనం తెలిపింది. ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయవలసిందిగా ఆదేశిస్తూ విచారణ నాలుగు వారాలకు గౌరవ హైకోర్టు వాయిదా వేసింది.

# చంద్రబాబే పెద్దన్న.. వైసీపీకి బిజెపి నో ఛాన్స్!



**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** ఏపీకి కొత్తగా బిజెపి అధ్యక్షుడు వచ్చారు. యువ నేత పివిఎన్ మాధవ్ కొత్త అధ్యక్షుడిగా నియమితులు అయ్యారు. అయితే ఆయన ఎంపిక వెనుక చంద్రబాబు ఉన్నారన్న ప్రచారం జరిగింది. చంద్రబాబు అనుమతితోనే కొత్త అధ్యక్ష పదవిని బిజెపి హై కమాండ్ భర్తీ చేసిందన్న టాక్ బలంగా వినిపించింది. వాస్తవానికి మాధవ్ కు బలమైన ట్రాక్ రికార్డు ఉంది. ఆయన తండ్రి పీవీ చలపతిరావు ఉమ్మడి రాష్ట్రంలోనే బిజెపికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. జాతీయస్థాయిలో బిజెపి అగ్ర నేతలతో కలిసి పని చేశారు. ఆర్ఎస్ఎస్ తో మంచి అనుబంధాలను కొనసాగించారు. పివిఎన్ మాధవ్ సైతం అసలు సిసలు బిజెపి వాది. అయితే ఆయన ఎంపికలో మాత్రం చంద్రబాబు సహకారం ఉందన్న ప్రచారం నడుస్తోంది.

**పొత్తు మరింత పటిష్టం..** ఏపీలో మూడు పార్టీల మధ్య పొత్తు ఉంది. ఈ పొత్తు ధర్మంతో ముందుకు సాగాలన్నదే మూడు పార్టీల ముఖ్య ఉద్దేశం. చంద్రబాబుకు పెద్దన్న పాత్ర ఇచ్చి.. జాతీయస్థాయిలో ఏపీ నుంచి రాజకీయ ప్రయోజనాలు దక్కించుకొని.. పవన్ కళ్యాణ్ కు గౌరవం ఇచ్చి%ో% ఇలా మూడు ఫార్ములాలతో కూటమి ముందుకు వెళ్తోంది. అయితే బిజెపి పరంగా ఇతర నేతలకు పదవులు ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. అలా రాకుండా ఉండాలంటే పురందేశ్వరిని కొనసాగించాలని.. లేకుంటే అదే సామాజిక వర్గానికి చెందిన సుజనా చౌదరికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ వచ్చింది. కానీ సామాజిక వర్గ పరంగా చంద్రబాబు సిఫారసులకు పెద్దపీట వేశారని.. అందుకే ఆ సామాజిక వర్గ నేతలకు రాష్ట్ర పగ్గాలు అప్పగించారని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేసే అవకాశం ఉంది. అందుకే వ్యూహాత్మకంగా పివిఎన్ మాధవ్ ను నియమించారని తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు బట్టి తెలుస్తోంది.

**మాధవ్ సంచలన ప్రకటన..** ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న మాధవ్ సంచలన ప్రకటన చేశారు. జగన్ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని.. ఇందులో ఆయన ప్రమేయం ఉందని.. ఆయన అరెస్టును ఎవరు ఆపలేరని.. తప్పకుండా అరెస్టు చేస్తారని తేల్చి చెప్పారు. అయితే గత దశాబ్ద కాలంగా అంటే 2014లో టిడిపి తో బీజేపీ కలిసి ఉండే సమయంలో కూడా ఓ రాష్ట్ర అధ్యక్షులు ఈ స్థాయిలో విమర్శలు చేసింది లేదు. కానీ మాధవ్ చేసిన విమర్శల వెనుక అనేక సంకేతాలు ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డి విషయంలో బిజెపి ఉదాసీనంగా లేదని స్పష్టమైంది. ఏపీలో టిడిపి పెద్దన్న పాత్రకు తమ మద్దతు ఉంటుందని సంకేతాలు ఇవ్వగలిగారు. అయితే మాధవ్ చేసిన ప్రకటనతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన ప్రారంభం అయింది. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ తప్పదని వారికి తెలిసిపోయింది.

# "విజయవాడ ప్రెస్ క్లబ్" జర్నలిస్టుల అందరిది అయ్యే వరకు ఉద్యమం..

## -విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిది సాధన సమితి నాయకులు





**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** విజయవాడ ప్రెస్ క్లబ్ విజయవాడలో ఉన్న మీడియా మిత్రులు అందరిది అయ్యేవరకు విశ్రామించబోమని విజయవాడ ప్రెస్ క్లబ్ సాధన సమితి నాయకులు స్పష్టం చేశారు. అందులో భాగంగా ఆగస్టు 4న అంబేద్కర్ విగ్రహం వద్ద కు విజయవాడ లో ఉన్న జర్నలిస్ట్ లు అందరు హాజరు కావాలని రౌండ్ టేబుల్ సమావేశాలో జర్నలిస్టుల సంఘాల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం సీతారాంపురం లో జరిగిన" ప్రెస్ క్లబ్ సాధన జె ఎ సి" సమావేశం జరిగింది. విజయవాడ లో ఉన్న ప్రెస్ క్లబ్ లో అర్హత గల జర్నలిస్ట్ లందరికి యూనియన్ తో సంబంధం లేకుండా మెంబర్ షిప్ లు ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్న మన్నారు. ఏపీయూడబ్ల్యూజే నేతలు వాస్తవ పరిస్థితి గుర్తు ఎరిగి "విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరీ ప్రెస్ క్లబ్" గా మారేందుకు జర్నలిస్టుల సంఘాల కతీతంగా సహకరించాలన్నారు. వారు వాస్తవాలు గుర్తించకపోతే వంద లది గా జర్నలిస్టులు తరలివచ్చి ఆగస్టు 4న జిల్లా కలక్టర్ కు వినతిపత్రం అందజేసే కార్యక్రమం ఉంటుందన్నారు. ఆగస్టు 4న ఉదయం 9.30 గంటలకు విజయవాడ బందరు రోడ్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు కార్యక్రమం తో పాటు, అన్ని జర్నలిస్టుల సంఘాలతో ఆగస్టు 6న ఛలో సచివాలయం ను విజయవంతం చెయ్యాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ యూనియన్ లకు చెందిన నేతలు పాల్గొని తమ మద్దతును తెలుపుతూ "విజయవాడ ప్రెస్ క్లబ్ విజయవాడ మీడియా మిత్రులందరిది" భవిష్యత్తు కార్యక్రమాలకు తమ వంతు గా ముందు ఉంటామని పేర్కొన్నారు

# కె.పి.హెచ్.బి. లో ఎకరం స్థలం రూ.65.34 కోట్లు

● హౌజింగ్ బోర్డు కు భారీ ఆదాయం ● రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల ద్వారా 26 కోట్లు

**హైదరాబాద్,జూలై 30 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు కాలనీలోని ఓపెన్ ఫ్లాట్లకు మరోసారి రికార్డు స్థాయి ధర పలికింది. పూర్తి పారదర్శక విధానంలో ఈ-ఆక్షన్ ప్రక్రియ ద్వారా ఆన్ లైన్ లో బుధవారం నాడు హౌజింగ్ బోర్డు భూములను విక్రయించింది. కెపిహెచ్ బి 4 ఫేజ్ లోని ఫ్లాట్ నెం 1 కు చెందిన ఒక ఎకరం విస్తీర్ణంలోని కమర్షియల్ ఓపెన్ ల్యాండ్ ను రూ.65.34 కోట్లకు కొనుగోల చేశారు. ఆన్ లైన్ ద్వారా వేలం పాట నిర్వహించినందున బిడ్డర్ల వివరాలు చివరి నిమిషం వరకు ఎవరికీ తెలియకుండా ఉండటంతోపాటు, బిడ్డర్లు స్వేచ్ఛగా ధరను కోట్ చేసే అవకాశం లభించడంతో ఎకరం ధర రికార్డు స్థాయికి చేరింది. ఈ స్థలానికి సంబంధించిన వేలం పాటకు మొత్తం 11 బిడ్లు దాఖలు కాగా, 4 గురు బిడ్డర్లు వేలం పాటలో పాల్గొన్నారని హౌజింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్ అక్కౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ వారు ఈ ఎకరా విస్తీర్ణం భూమిని రూ.65.34 కోట్లకు వేలం పాటలో కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల ద్వారా 26 కోట్లు : బండ్లగూడ నాగోల్ లోని రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల ను దరఖాస్తు దారులకు లాటరీ ద్వారా కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి 26 కోట్ల మేర ఆదాయం సమకూరింది. కేవలం మధ్యతరగతి వర్గాల ప్రజల కు మేలు చేకూరేలా అందుబాటులోని ధరలతో ఈ ఫ్లాట్లను తక్కువ ధరలతో విక్రయించారు. ఇక్కడి 159 ఫ్లాట్లకు దరఖాస్తులు ఆహ్వానించగా, మొత్తం 131 ఫ్లాట్లను లాటరీ ద్వారా కేటాయించడం ద్వారా 26 కోట్ల మేర ఆదాయం వచ్చింది.

## సచివాలయాల్లో ఆధార్ సెంటర్ లను తక్షణమే పునర్దించాలి సిపిఎం..




**తిరువూరు,జూలై 30 (వార్తాప్రభ) :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో ఐదో సచివాలయం మరియు రెండవ సచివాలయం నందు ఆగిన ఆధార్ సెంటర్ లను పునర్దించాలని జన్మభూమి రోడ్ లో గల ఐదో సచివాలయంలో ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వి భద్రం మాట్లాడుతూ ఆధార్ సెంటర్ ను తక్షణమే ప్రారంభించాలని స్కూల్లో, అంగన్వాడీలో చేర్పించడానికి ఆధార్ లేకపోవడం వల్ల పిల్లలు వారు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆధార్ కోసం తెలంగాణ వెళ్లాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా తిరువూరు పట్టణ జనాభా కనుగుణంగా 6 సచివాలయాల్లో ఆధార్ సెంటర్లో ఉండాల్సింది కేవలం రెండు సెంటర్లో మాత్రమే ఆధార కేంద్రం ఉన్నప్పటికీ సుమారు గత నెల రోజుల నుండి పనిచేయకపోవడం వల్ల తిరువూరు పట్టణ మండల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే పునర్దించిన ఎడల ఆధార్ కోసం ఇబ్బంది పడుతున్న పిల్లల తల్లిదండ్రులను కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆకుల రవి, బి వెంకటేశ్వరావు, కూరపాటి వెంకటరత్నం ,మరకాల ప్రకాశరావు, షేక్ నాగుల్ మీరా, షేక్ ఖాదర్ ,బి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దశదిన కార్యక్రమంలో టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** దివంగత టిడిపి యువనేత భువనేశ్వర రెడ్డి దశదిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే), గరిమెళ్ళ లోకేశ్వరరావు, అనుమోలు శివ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ను ఆహ్వానించిన ఎంపీపీ దంపతులు



**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పీఎం వనజాక్షి రాజేష్ దంపతులు తమ కుమారుని వివాహ దినోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా కోరుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైసీపీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందించినట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎంతో ప్రేమతో జగనన్న మాట్లాడారని వివాహ దినోత్సవ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉన్నదని తమ కుమారుడిని కోడలిని జగనన్న ఆశీర్వదిస్తారని ఎంపీపీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా తరగతులు



**తిరువూరు,జూలై 30 (వార్తాప్రభ) :** ప్రతినిధి పరిధిలో ఉన్న 3 మండలాలలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు ఫీల్డ్ విసిట్లో ఏర్పాటు చేసిన లక్ష్మీపురం పంచాయితీలో బీ. సురేష్ గారు తన పొలంలో వేసిన 30 రకాల నవధాన్యాలు విత్తనాలు మొలకలు పరిశీలించి వాటి యొక్క ఉపయోగాలు గురించి చెప్పడం జరిగింది మరియు రామన్నపాలెం VO లో కే. ప్రశాంత్ పొలంలో లైన్ సోయింగ్ పద్ధతి లో నాటిన పొలం పరిశీలించటం జరిగింది, ఏటీఎం మోడల్ వేయడం వల్ల రైతు సోదరులకు అధిక లాభం వచ్చి వాటి యొక్క లాభాలు గురించి చెప్పడం జరిగింది మరియు సీడ్ బాల్స్ గురించి వాటి యొక్క ఉపయోగాలు గురించి టెక్నికల్ ఏ.ఓ. టిప్పు సుల్తాన్ గారు మాట్లాడుతూ ప్రతి రైతు సేవ కేంద్రం వద్ద గ్రామ పరిధిలో ఉన్న రైతు సోదరులందరికీ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని తెలియచేశారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. దీనివలన నేల ఆరోగ్యం పెంపొందించబడుతుందని తెలియచేశారు. ఏవో బి.సాయి శ్రీ గారు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (PMDS) ఉపయోగాలు, వరిలో A గ్రేడ్ మోడల్, ATM మోడల్ ఉపయోగాలు తెలియచేశారు.

## మత్తుకు బానిసైన వారికి,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్.ఐ. అర్జున్



**పెనుగంచిప్రోలు, జూలై 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో మత్తుకు బానిసై ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న యువకులను వారి తల్లిదండ్రులను పిలిపించి మంగళవారం రాత్రి ఎస్సై అర్జున్ కౌన్సిలింగ్ ఇచ్చారు.

## పారదర్శకమైన సేవలతో రవాణాశాఖ ప్రతిష్టతను పెంచుదాం..

● ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.. ● ఆర్‌జెటిసి డా.వడ్డే సుందర్.





**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** వాహన యాజమానులు చోదకులకు పారదర్శకమైన సేవలందించి రవాణాశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడిరపచేందుకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పదోన్నతల పై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రవాణాశాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ డా. వడ్డే సుందర్ తెలిపారు. రవాణాశాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన డా. వడ్డే సుందర్ బుధవారం తొలి సారి విజయవాడ జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని సందర్శించి, ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జెటిసి డా.వడ్డే సుందర్ మాట్లాడుతూ రవాణాశాఖ ద్వారా వాహన యాజమానులు, డ్రైవర్లకు ప్రభుత్వ పరంగా అందించే సేవలలో అంత్యంత పారదర్శకత పాటించడం ద్వారా శాఖ ప్రతిష్టను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రవాణాశాఖ వాహన సారధి పోర్టల్ ద్వారా సేవలందించడంలో ఎదురైయ్యే సాంకేతిక సమస్యలను అందిగమించేందుకు ఎప్పటికప్పుడు అంధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వాహన సారధి పోర్టల్ నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. రవాణాశాఖలో జూనియర్ అసిసెంట్ నుండి సీనియర్ అసిసెంట్లుగా, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతలపై త్వరలో నిర్ణయం తీసుకుని పదోన్నతలు కల్పిస్తామన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను నిర్థేశించిన సమయానికి పరిష్కరించి నివేధికలు సమర్పించాలని, డాష్ బోర్డు నందు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. కార్యాలయ సందర్శనకు విచ్చేసిన ఆర్‌జెటిసి డా. వడ్డే సందర్‌కు ఆర్‌టివోలు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం. రాజుబాబు, కార్యదర్శి కె.వి.వి నాగ మురళి, కార్యాలయ పరిపాలన అధికారులు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

## రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా నిరోధం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం

● విమెన్ ప్రొటెక్షన్ విభాగం ఎస్.పి ప్రకటన



**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో బాలల మహిళల అక్రమ రవాణా నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా సి.ఐ.డి. అలాగే పోలీస్ శాఖ తీవ్రంగా కృషి చేస్తోందని, ముఖ్యంగా అడిషనల్ డి.జి.పి. డా. రవి శంకర్ అయ్యన్నార్ నేతృత్వం లో మానవ అక్రమ రవాణా నిరోధానికి ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, తద్వారా మహిళలు, బాలల అక్రమ రవాణా నిరోధానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందని సి. ఐ. డి. ఉమెన్ ప్రొటెక్షన్ విభాగం రాష్ట్ర అధికారి, ఎస్. పి. ఎన్. శ్రీదేవి రావు, ఐ.పి.యస్. తెలిపారు. బుధవారం, 30 తారీఖున ఆమె సి.ఐ.డి. కేంద్ర కార్యాలయం లో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాట్ సెక్, హెల్ప్ మరియు విముక్తి సంస్థలు సంయుక్తంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్లను (ఎ.హెచ్.టి.యు) నెలకొల్పడం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకం గా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, అదే విధంగా ట్రాఫికర్ల పై ఉక్కుపాదం మోపేందుకు మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్లను బలోపేతం చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.పి. తో బాటు సి. ఐ. డి. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సి.ఐ. టి.ఎక్స్. అజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎం. డి. సాహిరా, సబ్ ఇన్స్పెక్టర్ జే. లక్ష్మి, హెల్ప్ సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామ్మోహన్, ప్రాజెక్ట్ మేనేజర్ వి. భాస్కర్ రావు, విముక్తి నాయకురాలు మెహరున్నీసా పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు పరిధిలోకి ప్లస్ టు హైస్కూల్స్ తరగతుల విలీనం

● ఆలోచన విరమించుకోవాలి... ● ప్లస్ టూ హైస్కూల్స్ అన్ని సౌకర్యాలు కల్పించి వాటిని కొనసాగించేలా చేయాలి..... ● డెమొక్రటిక్ పిఆర్టియు ఎ.పి డిమాండ్......



**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో 294 ప్లస్ టు హై స్కూల్స్ ల లో లో 30 కి పైగా అడ్మిషన్లు ఉన్న 74 హై స్కూల్ లలో ప్లస్ టు తరగతులను ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలోనికి తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామని ఇది సహేతుకమైన నిర్ణయం కాదని ఈ నిర్ణయాన్ని పునసమీక్ష చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. డాక్టర్ డి. శ్రీను, పి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పాత్రికేయ మిత్రుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ ఫస్ట్ హైస్కూల్ వ్యవస్థను రాబోయే రోజుల్లో శాశ్వత ప్రాతిపదికన జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలగా వ్యవస్థీకృతం చేయాలని వాటికి అన్ని సౌకర్యాలు కల్పించి బలోపేతం చేసి పేద విద్యార్థులకు అండగా ప్లస్ టు హై స్కూల్స్ ఎదగాలని వారు ఆకాంక్షించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులతో పోస్టులు భర్తీ చేసి ల్యాబ్ లైబ్రరీ సౌకర్యాలు కల్పించి నీటువంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి తల్లి దండ్రులు విశ్వాసం పొందే విధంగా ఆ వ్యవస్థను తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులను అధ్యాపకులుగా తీర్చిదిద్దే ప్లస్ టు హై స్కూల్స్ భవిష్యత్తును. ప్రశ్నార్థము చేయకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.


## ఐటీ సెజ్ లలో ఉద్యోగుల నివాస గృహాలకు స్థలాలు కేటాయించాలి

-లోక్ సభ జీరో అవర్ లో కేంద్రానికి విజ్ఞప్తి చేసిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, జూలై 30 (వార్తాప్రభ) :** పార్లమెంట్ సమావేశాలు వేదికగా దేశవ్యాప్తంగా ఐటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తనదైన శైలి లో గళమెత్తారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ( ఐ.టి) ని అభివృద్ధి చేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆర్థిక మండళ్లు (SEZ) లలో ఐ.టి ఉద్యోగులకు ప్రత్యేకంగా నివాస గృహాల కోసం స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం లోక్ సభ జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తారు. భారత్ ఐటీ సేవల ఎగుమతుల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని,2005లో $23 బిలియన్ నుండి 2025 నాటికి $200 బిలియన్‌కి పెరిగి, 50 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. దేశ వ్యాప్తంగా 351 ప్రత్యేక ఆర్థిక మండళ్ళలో (SEZ) 226 ఐటీ/ఐటీఈఎస్ కంపెనీలకు కేటాయించగా,బెంగళూరు, హైదరాబాద్, గురుగ్రామ్, పుణే, చెన్నై వంటి నగరాల్లో ఐటీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే, ఈ క్లస్టర్లలో పనిచేసే లక్షలాది యువతీ, యువకులకు ప్రధానంగా నివాస సమస్య ఎదురవుతుందన్నారు. సెజ్ లు పట్టణాలకు దూరంగా ఉండడంతో గంటల తరబడి ప్రయాణ భారంతో పాటు అధిక అద్దెలు ఐటి ఉద్యోగులకు భారంగా మారుతున్నాయని, తద్వారా ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవ్వడంతో పాటు ఆర్థికంగా నష్ట పోతున్నారన్నారు. SEZ చట్టం ప్రకారం నివాస నిర్మాణాలకు అనుమతి ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో స్పష్టమైన విధానాలు, లేకపోవడం వల్ల అభివృద్ధి మందగిస్తోందని తెలిపారు. కేంద్రం దీనిపై దృష్టి సారించి ఐటీ/ఐటీఈఎస్ SEZ లలో లేదా సమీపంలో నివాస గృహాల నిర్మాణానికి స్పష్టమైన జాతీయ మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు.దీనివల్ల పట్టణాల్లో రద్దీ తగ్గడంతో పాటు మహిళా ఉద్యోగుల భద్రతకు ఆస్కారం కలుగుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత ప్లస్ పాఠశాలలను సందర్శించిన వి. విజయరామరాజు,క్రితిక శుక్లా ఐఎఎస్





**హనుమాన్ జంక్షన్,జూలై 30 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా,బాపులపాడు మండలం, బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత ప్లస్ పాఠశాలకు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్రీ.వి. విజయరామరాజు ఐఎఎస్, ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి శ్రీమతి. క్రితిక శుక్లా ఐఎఎస్ సందర్శించారు. పర్యటనలో భాగంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఫలితాలు మరియు వారి యొక్క విద్యా సామర్థ్యాలను తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. అదేవిధంగా ప్లస్ టు ఇంటర్మీడియట్ విద్యార్థుల యొక్క రోలు వారి యొక్క ఉత్తీర్ణత శాతాలు, ఈ విద్యా సంవత్సరానికి రావలసిన పాఠ్యపుస్తకాలు విద్యా విషయక వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాటశాలలో ఉపాధ్యాయులు అందరిని ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత 100% వచ్చే విధంగా కృషి చేయాలని సూచనలు చేశారు. విద్యార్థులు చాలా చురుగ్గా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత ప్లస్ టు పాఠశాల వీరవల్లి లో ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి శ్రీమతి. క్రితిక శుక్లా విద్యార్థులతో సంభాషించారు. హెచ్ఎం నిర్మలనీ ఉత్తీర్ణత శాతం టీచింగ్ స్టాఫ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనానికి తగిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. మరియు 6వ తరగతి నమోదు ప్రక్రియ మరింత మెరుగ్గా ఉండాలని విద్యార్థుల శాతం పెరగాలని పాఠశాల హెచ్.ఎం. శ్రీనివాసుకు తెలియజేశారు. సందర్శనలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె రామారావు మరియు ఉప జిల్లా విద్యాశాఖ అధికారి కే. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారులు రామ్ బాలసింగ్ మరియు జి. డేవిడ్ రత్నరాజు సమగ్ర శిక్ష సిబ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్ వై శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సుంకర సుభాష్ చంద్రబోస్, వీరమాచినేని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బావి శెట్టి శ్రీనివాస్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పరామర్శ



**కిర్లంపూడి,జూలై 30 (వార్తాప్రభ) :** జగ్గంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు బుధవారం కిర్లంపూడి మండలంలోని వేలంక గ్రామానికి వెళ్లి ఇటీవల మరణించిన డి2 నాని బావిశెట్టి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుమారులు ఉమేష్, రాజేష్‌కు మనోధైర్యాన్ని అందిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట దోమాల గంగాధర్,నీలగిరి చిట్టిబాబు,బేతాళ భాస్కరరావు, గండే కాసులు, దోమల సుబ్బారావు, అడబాల శీను,శెట్టి నాగేశ్వరరావుతో పాటు కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ సమస్యలు పరిష్కారానికి కమిషనర్ భావన చర్యలు



**కాకినాడ,జూలై 30 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో అన్న క్యాంటీన్లో నెలకొన్న సమస్యలను స్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ నగరంలోని సంత చెరువు ప్రాంతంలో గల అన్న కాంటీన్ ను నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ కార్పొరేషన్ అధికారులతో కలిసి సందర్శిం చారు.అక్కడ త్రాగునీరు పారిశుధ్య డ్రైనేజీ సమస్యలను కమిషనర్ భావన గుర్తించారు.సత్వరమే ఆయా సంస్థలను పరిష్కరించాలని అధికారులను కమిషనర్ భావన ఆదేశించారు. కమిషనర్ కే టి.సుధాకర్,ఎస్.ఈ పి వెంకట్రావు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేత పి.ఎల్. పి. యాదవ్



**మార్కాపురం,జూలై 30 (వార్తాప్రభ) :** ఈరోజు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు జన్మదిన సందర్భంగా మార్కాపురంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వారి జన్మదిన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్ సీపీ బీసీ నాయకులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. ఈ జన్మ దిన కార్యక్రమంలో పలువురు రాష్ట్రస్థాయి పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆర్డీవో ల చొరవతో సమస్య పరిష్కారం - వెనిగళ్ళ సురేష్ కుమార్




**పెనుగంచిప్రోలు, జూలై 30 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండల పరిధిలోని కొనకంచి క్రాస్ రోడ్ లో గల పారామౌంట్ కంపెనీ విస్తరణ పనులపై ఓ ప్రభుత్వ ఉద్యోగిని ప్రవర్తించిన తీరును ఖండించిన ఇండస్ట్రీలిస్ట్ సురేష్ కుమార్ ప్రకటనపై ఆర్డీవో బాలకృష్ణ స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సత్వరమే స్పందించారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కి ప్రభుత్వం వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తరగతిగతన సమస్యను పరిష్కరించి పనులను ప్రారంభించుకునే విధంగా కార్యచరణ చేశారు. అనంతరం సురేష్ కుమార్ మాట్లాడుతూ తమకు సహకరించిన ఉన్నతాధికారులకు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కు ధన్యవాదాలు తెలియజేశారు.. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కు సహకరిస్తే ముందు ముందు రోజులలో మరెన్నో సేవ కార్యక్రమాలు, యువతకు ఉద్యోగాలు, నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు... కంపెనీలను హైదరాబాద్ కు తరలిస్తామని తాను చేసిన ప్రకటనను విరమించుకుంటున్నట్లు తెలియజేశారు... కంపెనీలు యధావిధిగా జగ్గయ్యపేట నియోజకవర్గం లోని కొనసాగుతాయని సురేష్ కుమార్ పేర్కొన్నారు....

## అన్నదానం కు 51 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు, జూలై 30 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం,మల్లంపేట గ్రామం, బాచుపల్లి మండలం, మల్కాజ్ గిరి జిల్లా వాస్తవ్యులు దాములూరి రమేష్,మాధవి లత దంపతులు,కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు.వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకం నకు విరాళంగా 51,000 రూపాయలు ఆలయ అధికారులకు అందజేశారు, వారికి ఆలయ ఇన్స్పెక్టర్ మన్నెం నరసింహారావు ఆలయ అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు.

## చెరువులను సుందరికరించి ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

**కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, అధికారులు నాయకులతో ఎమ్మెల్యే అరిక పూడి గాంధీ సమీక్ష**



**శేరిలింగంపల్లి,జులై 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరికరణ,సంరక్షణ,అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఏసీ ఛైర్మెన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికాపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోగల చెరువులలో జరుగుతున్న సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పనులలో అలసత్వం లేకుండా నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,మిగతా చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు,చాకలిచెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక డైవర్షన్ ఏర్పాటుచేసి మురుగునీరు చేరకుండా చూడాలని అందుకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి అహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ఈ శ్రీనివాస్,ఈఈ నారాయణ,డిఈ నళిని,ఏఈ లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్,ఏఈ శశాంక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ ఐ, రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## శిఖర ప్రతిష్టకు ముస్తాభైన శివాలయం



**తొర్రూరు జూలై 30 (వార్తా ప్రభ)** డివిజన్ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డుకు ఉన్న ఓంకారేశ్వర నిలయ ప్రాంగణం (పాటి మీద) ఎన్నో ఏళ్లుగా నెలకొని ఉన్న శ్రీ పార్వతి రామలింగే శ్వర స్వామి శివాలయం నూతన శిఖర ప్రతిష్ట మహెూత్సవము ను భక్తుల దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు శివ తెలిపారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు బుధవారం రోజున ఉదయం 8 గం.లకు వరంగల్ జిల్లా కేంద్రంలో ఉన్న భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆగమ సామ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఈ ప్రతిష్ట మహెూత్సవములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము , మాత్రుక పుజానాం , నవగ్రహ ఆరాధన మహా మృత్యుంజయ హవనం , రుద్ర హెూమము, అఘోర హెూమము, శాంతిహెూమము ,మహా పూర్ణాహుతి, శిఖరాభిషేకము, ఆశీర్వచనము, తదితర పూజా కార్యక్రమాలు ప్రసాద వితరణ జరుగుతాయని చెప్పారు.అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాతలు పత్తి సమ్మయ్య, పత్తి చిలకమ్మా లు శివ తెలిపారు. ఈ మహెూత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# లింగాపూర్ అభివృద్ధికి సహకరించండి!!

**● ఎన్టీపిసి, సింగరేణి సిఎస్ఆర్ నిధులు ఇప్పించండి ● సీసీ రోడ్లు, డ్రైనేజ్ సిస్టమ్ పనులకు ఆదేశాలు ఇవ్వండి ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరిన కందుల సంధ్యారాణి**




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)**లింగాపూర్ గ్రామ అభివృద్ధికి సహకరించండి అని కోరుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి పత్రం అందజేశారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం దేశ రాజధాని ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కిషన్ రెడ్డిని కలుసుకుని గ్రామ అభివృద్ధిపై వివరాలను తెలియజేస్తూ విజ్ఞప్తి పత్రం అందించారు. మూడు కిలోమీటర్ల మేర సిసి రోడ్డు, రోడ్డుకు ఇరువైపులా, ఓపెన్ నాలా డ్రైనేజ్ సిస్టం, పచ్చదనం, తాగునీటి వ్యవస్థ ఇతర అభివృద్ధి పనుల కోసం ఎన్టిపిసి, సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామానికి సిఎస్ఆర్ నిధులు అధికంగా కేటాయించేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# స్కూల్,కాలేజీ బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు!!

**● ప్రతి డ్రైవరుకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరం ● బస్సు ఫిట్‌నెస్, రవాణా చట్టాలు, విద్యార్థుల భద్రత అత్యంత ముఖ్యం ● ప్రతి బస్సులో సీసీ కెమెరా కంపల్సరీ ● తప్పిదం జరిగితే యాజమాన్యందే పూర్తి బాధ్యత ● పెద్దపల్లి డిసిపి కరుణాకర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రాంతంలోని ప్రైవేట్ స్కూళ్ళు ,కళాశాలల బస్సు డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ హాజరై బస్సు డ్రైవర్లకు పలు సూచనలను చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై అలాగే డ్రైవింగ్ చేసే ముందు పిల్లలపై శ్రద్ధగా ఉండాలని , తాగి డ్రైవింగ్ చేయరాదని , వారిని స్కూళ్లకు, కళాశాలలకు అప్రమత్తంగా తీసుకు వెళ్లే బాధ్యత డ్రైవర్లదే అని తెలిపారు. ఏ మాత్రం రూల్స్ అతిక్రమించి డ్రైవ్ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయటంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని బాధ్యతా సహితంగా డ్రైవ్ చేయాలని డ్రైవర్లకు అవగాహన సదస్సులో తెలియజేశారు. ప్రతి బస్సులో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏదైనా తప్పిదం జరిగినట్లయితే పాఠశాలల, కళాశాలల యాజమాన్యందే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, వన్ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, టూ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, మంథని స్టేషన్ హౌస్ ఆఫీసర్, పలువురు ఎస్సైలు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీనివాస్ కావేటికి మూడు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు



**హైదరాబాద్ :జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ గుర్తింపు పరంగా ఒక చారిత్రాత్మక సంవత్సరంలో ప్రముఖ న్యాయ నిష్ణాతులు మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటి, అంతర్జాతీయ మానవ హక్కులు, న్యాయ సంస్కరణలు, ప్రపంచ న్యాయ వాదానికి చేసిన విశేష కృషికి గాను 2025లో మూడు ప్రతిష్టాత్మక ప్రపంచ పురస్కారాలతో సత్కరించబడ్డారు.నెల్సన్ మండేలా అవార్డు %-% ఆక్స్‌ఫర్డ్, యునైటెడ్ కింగ్‌డమ్ నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో డాక్టర్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డును ప్రదానం చేశారు. న్యాయ సమానత్వం, రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన నాయకత్వానికి గుర్తింపుగా, ఆక్స్‌ఫర్డ్ లార్డ్ మేయర్, కౌన్సిలర్ లుబ్నా అర్షద్ ఈ అవార్డును అందజేశారు."మండేలా పేరు మీద గౌరవించబడటం న్యాయం, గౌరవం కోసం జరిగే నిరంతర పోరాటాన్ని గుర్తుచేస్తుంది. ఈ అవార్డు సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని డాక్టర్ కావేటి తన స్వీకార ప్రసంగంలో అన్నారు.లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్, వాషింగ్టన్, డి.సి. 2025 ప్రథమార్థంలో, వాషింగ్టన్, డి.సి.లోని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా డాక్టర్ కవేటికి ఇండియన్ ఓవర్సీస్ అవార్డును ప్రదానం చేశారు. చట్టం, దౌత్యం, అభివృద్ధి, మానవ సంక్షేమ రంగాలలో భారత ప్రవాసుల ప్రభావవంతమైన కృషికి ఈ గుర్తింపు లభించింది.అలాగే గ్లోబల్ కాన్ఫెడరేషన్ ఫర్ ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్, ఇంక్. నుండి లభించింది. ఇది 2021 నుండి ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక మండలితో ప్రత్యేక సలహా హెూదాను కలిగి ఉన్న ఒక అంతర్జాతీయ సంస్థ. సుస్థిర న్యాయ అభివృద్ధి, విధానపరమైన వాదన, సామర్థ్యాల పెంపులో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, డాక్టర్ కావేటిని న్యాయ సాధికారతకు ప్రపంచ రాయబారిగా అధికారికంగా గుర్తించారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను, ముఖ్యంగా శాంతి, న్యాయం, బలమైన సంస్థల రంగాలలో సాధించడానికి ఆయన కృషి చాలా ముఖ్యమైనదని ఈ సమాఖ్య అభినందించింది. డాక్టర్ శ్రీనివాస్ కావేటి అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, రాజ్యాంగ అక్షరాస్యత, న్యాయ సంస్కరణల రంగాలలో ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే వ్యక్తి. ఆయన కృషి న్యాయ వ్యవస్థలు, ఖండాలను దాటి, న్యాయ విద్య, సంస్థాగత సంస్కరణలు , న్యాయ సదుపాయం ద్వారా సమాజాలకు సాధికారత కల్పిస్తుంది. ఆయన తరచుగా ప్రపంచ వేదికలపై పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజాస్వామ్య విలువలు, సమ్మిళిత పాలన కోసం వాదిస్తారు.

# భద్రాద్రి పవర్ ప్లాంట్: వెలుగుల ప్రస్థానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూలై 30: జులై 30 (వార్తాప్రభ)**ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం తీవ్రమైన విద్యుత్ కోతలతో సతమతమవుతున్న రోజులు. పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు సరిపడా విద్యుత్ లేక ప్రజలు, రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అటువంటి సమయంలో, "విద్యుత్ సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాలి" అనే దృఢ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఒక మహత్తర నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయమే కొత్త విద్యుత్ కేంద్రాలను నిర్మించడం. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సమీపంలోని రమణుజవరం వద్ద భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

**నిర్మాణం మరియు సామర్థ్యం:**2015 మార్చి 28న అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నిర్మించిన మొదటి గ్రీన్‌ఫీల్డ్ పవర్ ప్లాంట్ ఇది. 1,080 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను నిర్మించారు. ఇందులో ఒక్కొక్కటి 270 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఉన్నాయి. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీ హెచ్ ఈ ఎల్) ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను చేపట్టింది. యూనిట్ 1: 270 మెగావాట్లు - 2020 మార్చిలో పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించింది. యూనిట్ 2: 270 మెగావాట్లు - 2020 డిసెంబర్‌లో పనిచేయడం ప్రారంభించింది. యూనిట్ 3: 270 మెగావాట్లు - 2021 మార్చిలో పనిచేయడం ప్రారంభించింది. యూనిట్ 4: 270 మెగావాట్లు - 2022 జనవరి 9న పనిచేయడం ప్రారంభించింది.ఈ నాలుగు యూనిట్లు పూర్తి కావడంతో, భద్రాద్రి పవర్ ప్లాంట్ మొత్తం 1,080 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకుంది.

**విద్యుత్ ఉత్పత్తి మరియు ఇంధనం:**భద్రాద్రి ప్లాంట్ బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్. సింగరేణి కాలరీస్ కంపెనీ గనుల నుంచి బొగ్గును సేకరిస్తారు. రోజుకు సుమారు 25 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఈ ప్లాంట్‌కు ఉంది. ఈ ప్లాంట్ ఉత్పత్తి చేసే విద్యుత్, తెలంగాణలోని డిస్కంలకు సరఫరా అవుతూ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, ఇటీవల కాలంలో బొగ్గు నాణ్యత, సరఫరా సమస్యలు, నిర్వహణ ఖర్చులు అధికమవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటోందని వార్తలు వస్తున్నాయి.

**ఉద్యోగులు మరియు స్థానిక ఉపాధి:**భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో, ఆపరేషన్స్‌లో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అనేకమందికి ఉపాధి లభించింది. వేలాది మంది కార్మికులు నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్నారు. ప్లాంట్ కార్యకలాపాలకు కూడా స్థానిక ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు నాన్-టెక్నికల్ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తున్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా నాన్-టెక్నికల్ ఉద్యోగ నియామకాలు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇటీవల ప్రకటించారు. ఇది స్థానిక యువతకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి దోహదపడుతుంది.

**సవాళ్లు మరియు భవిష్యత్తు:**భద్రాద్రి ప్లాంట్ ఏర్పాటు తెలంగాణ విద్యుత్ రంగంలో ఒక మైలురాయి అయినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ముఖ్యంగా బొగ్గు సరఫరాలో జాప్యం, బొగ్గు నాణ్యత సమస్యలు, నిర్వహణ ఖర్చులు, పర్యావరణ అనుమతులు వంటి అంశాలు ప్లాంట్ పనితీరుపై ప్రభావం చూపుతున్నాయి. ఇటీవల పిడుగుపాటు కారణంగా ఒక యూనిట్ ట్రాన్స్‌ఫార్మర్‌కు నష్టం జరిగి, ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.ఏది ఏమైనా, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ తెలంగాణ రాష్ట్రానికి వెలుగులు పంచుతూ, అభివృద్ధికి దోహదపడుతున్న ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్ అనడంలో సందేహం లేదు. ఈ ప్లాంట్ రాబోయే తరాలకు విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక భూమిక పోషిస్తుందని ఆశిద్దాం.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ఉద్యోగుల సంక్షేమమై ఉచిత వైద్య శిబిరం!!

***కార్డియాలజీ, న్యూరాలజీ గ్యాస్ట్రాలజీ, యురాలజీ సేవలు సిఎండి బల రామ్ నాయక్ చొరవతో క్యాంప్***

ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)** ఉద్యోగుల సంక్షేమమై ఆగస్టు 3వ తేదీన గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కేర్ హాస్పిటల్స్ సౌజన్యంతో, ఎస్సీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ చొరవతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు ఆర్జీవన్ జీఎం కార్యాలయం. కార్డియాలజీ, న్యూరాలజీ గ్యాస్ట్రాలజీ, యురాలజీ సేవలు ఈ మెగా వైద్య శిబిరంలో అందుబాటులో ఉంటాయని ప్రకటించారు. ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు జూలై 30వ తేదీ నుండి ఆగస్టు రెండవ తేదీ వరకు మెడికల్ కార్డులతో రిజిస్ట్రేషన్ కోసం ఏరియా ఆసుపత్రిలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## మామూలు మొక్కల కన్నా ఎక్కువ ఆక్సిజన్ అందించే "కదంబం" మొక్కలు

**రాందేవ్ బాబా హాస్పటల్ ప్రాంగణంలో "కదంబం" మొక్కలు నాటిన సనత్ నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు**



**కూకట్ పల్లి,జూలై 30(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని రాందేవ్ రావ్ హాస్పిటల్ ప్రాంగణంలో సనత్ నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు మరియు హాస్పిటల్ యాజమాన్యం కలిసి 50 కదంబ మొక్కల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ కదంబ మొక్కలు అనేవి అన్ని మొక్కలు కంటే ఎక్కవ ఆక్సిజన్ ఇస్తుందని, చల్లని నీడను ప్రసాదిస్తుందని మరెన్నో ఔషధ గుణాలు ఉన్న మొక్కలని లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నాగమల్లేశ్వరావు,లయన్ జీవీ రమణారెడ్డి,లయన్ ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, లయన్ శ్రీనివాస్ రెడ్డి, హాస్పిటల్ చైర్మన్ కమలకర్ రావు, హాస్పిటల్ సీఈఓ యోబు,లయన్ సుజాత,లయన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘట్టమనేని బాబు రావు 69 వ జన్మదిన వేడుక

**పెద్ద ఎత్తున అన్నదానం, సేవ కార్యక్రమాలు**



**శేరిలింగంపల్లి,జులై 30 (వార్తాప్రభ):**లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాణహిత ఆధ్వర్యంలో లయన్స్ఇంటర్నేషనల్ ఐపి ఐడి లయన్ ఘట్టమనేని బాబు రావు 69వ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాణహిత అధ్వర్యంలో అన్న దానం కార్యక్రమం చేశారు..లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాణహిత ప్రెసిడెంట్ లయన్ మల్లికార్జున్,సెక్రటరీ లయన్ శ్రీనివాస్ ముదిరాజ్,ట్రెజరర్ లయన్ రాజు సహాయంతో మియాపూర్ గ్రామం లోని గురునాథ్ చెరువు కోనేరు వద్ద 200 మందికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రతిసారీ ఇలాంటి వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు.మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాణహిత లయన్స్ సభ్యులు రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఈ.రమణ,రీజియన్ సెక్రటరీ లయన్ ప్రతాప్ రెడ్డి,లయన్ మహేందర్ ముదిరాజ్,లయన్ శ్రీను గౌడ్,లయన్ రాము గౌడ్ పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**వేములవాడ, జులై 30 (వార్తాప్రభ):** వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన పట్టణ కారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోడిగే శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం చోటు చేసుకుంది

# ఎడిటోరియల్

## కడప స్టీల్.. అయ్యే పనేనా?


రాయలసీమ వాసుల దశాబ్దాల కల కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో జేఎస్ డబ్ల్యూ కంపెనీ కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో ప్లాంట్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. 2026 నాటికి సర్వే పనులు ప్రారంభించి 2029 నాటికి ఉత్పత్తి మొదలుపెట్టాలని ప్రభుత్వం నిర్దేశించింది. ప్లాంట్ నిర్మాణం కోసం ప్రస్తుతం సర్వే పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించిన టీడీపీ కడప స్టీల్ ప్లాంట్ పనులు పది రోజుల్లో ప్రారంభిస్తామని ప్రకటించింది. ఆ ప్రకటన ఎలా ఉన్నా ఇప్పుడు ప్లాంట్ నిర్మాణానికి సర్వే జరుగుతుండటంతో కడప స్టీల్ పై మళ్లీ చర్చ జరుగుతోంది.కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదన దశాబ్దాలుగా ప్రకటనలకే పరిమితమవుతోంది. గత ఇరవయ్యేళ్లలో నాలుగు సార్లు ఈ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగినా ఇప్పటివరకు పునాది పడలేదు. దీంతో ఈ సారైనా కడప స్టీల్ పనులు జరుగుతాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ కడప స్టీల్ ప్లాంట్ నిర్మించి ఇచ్చిన మాట నెరవేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. అంతేకాకుండా కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం రాజకీయంగా చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. దీంతో ఈ పరిశ్రమపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక ఫోకస్ చేశారని అంటున్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి తొలిసారి శంకుస్థాపన చేశారు. అప్పట్లో అనంతపురం జిల్లాలో ఓబులాపురంలో ఇనుప ఖనిజం మైనింగ్ జరగడంతో కడప స్టీల్ పై ఆశలు చిగురించాయి. అయితే ఆ తర్వాత ఓబులాపురం మైనింగ్ వివాదాస్పదం కావడంతో కడప స్టీల్ ముందుకు కదల్లేదు. ఇక 2014లో రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సిద్ధమయ్యారు. 2019 ఎన్నికలకు కొద్ది నెలల ముందు ఆయన శంకుస్థాపన చేశారు. అయితే వెంటనే ఎన్నికలు రావడంతో రెండోసారి పనులు జరగలేదు.2019 ఎన్నికల తర్వాత కడప జిల్లాకు చెందిన జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. తన తండ్రి ప్రతిపాదించిన కడప స్టీల్ ప్లాంట్ పనులను తానే పూర్తి చేస్తానని జగన్ ప్రకటించారు. అంతేకాకుండా కడప స్టీల్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయంగా వాడుకున్నారని విమర్శించారు. కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయాలని చిత్తశుద్ధి ఉంటే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో శంకుస్థాపన జరగాలని, దిగిపోయే మూడు నెలల్లో శంకుస్థాపన చేయరని ఆక్షేపించారు. అలా ఆయన 2019లో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో శంకుస్థాపన చేసినా ఐదేళ్లలో కనీసం ఒక్క ఇటుక పేర్చ లేకపోయారని విమర్శలు ఎదుర్కొన్నారు. ఇక 2024 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జేఎస్ డబ్ల్యూ యాజమాన్యంతో చర్చించి నాలుగోసారి కడప స్టీల్ ప్లాంట్ కు జగన్ శంకుస్థాపన చేశారు. ఇది జరిగి ఏడాదైనా పనులు ముందుకు కదల్లేదు.ఇలా కడప ఉక్కు పరిశ్రమకు నాలుగు సార్లు శంకుస్థాపనలు జరగడంతో ఇప్పుడు కూడా పనులు ప్రారంభించే వరకు నమ్మకం కుదరడం లేదని స్థానికులు నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి కడప స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వమే నిర్మించాల్సి వుంది. అయితే కేంద్రం నుంచి పరిశ్రమ ఏర్పాటుకు సానుకూల సంకేతాలు అందకపోవడంతో ప్రైవేటు రంగంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే జేఎస్ డబ్లూ ముందుకు రాగా, గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కూటమి ప్రభుత్వం కూడా ఓకే చెప్పింది.దీంతో జేఎస్ బ్ల్యూ ఆధ్వర్యంలో కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో 1100 ఎకరాల్లో స్టీల్ పరిశ్రమకు ముందడుగు పడినట్లైంది. రూ.11,850 కోట్లతో రెండు దశల్లో పనులు చేయాలని నిర్ణయించగా, ఎకరా రూ.5 లక్షల చొప్పున 1100 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించి, 2034 నాటికి రెండో దశ విస్తరణ పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. ప్రభుత్వ సూచనల మేరకు నాలుగు నెలల్లో పనులు ప్రారంభించాల్సి ఉండగా, ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయి. దీంతో కడప స్టీల్ పై ఆశలు చిగురిస్తున్నాయి.

## ఫామ్ ఆయిల్ పంటసాగు పై అవగాహన కల్పించాలి

**కె.న్.బయో సైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీ సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**

**ములుగు, జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి**ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుధవారం వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ దగ్గరలోని కె.న్. బయోసైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. సందర్శించారు.

## సాటిలేని స్నేహము



వెలలేనిది స్నేహము
కలనైనా మరువకు
బలమైనది తెలుసుకో
ఫలభరితం చేసుకో
కలిమి కన్న గొప్పది
చెలిమి చాలా మంచిది
తెలివి కల్గి మసలుకో
విలువ ఇవ్వ నేర్చుకో
సాటిలేని స్నేహము

దేవుని బహుమానము
చేయరాదు మోసము
స్మరించుకో సతతము
సృష్టిలోనే అందము
పరిమళించు గంధము
ఘనం మైత్రి బంధము
అక్షరాల సత్యము

**గద్వాల సోమన్న,**
9966414580

# ఏమోనండి మాకు తెలియదు రికమండేషన్ చేయించాడు ట్రై సైకిల్ ఇచ్చాం.

**మచిలీపట్నం జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏమోనండి మాకు తెలియదు రికమండేషన్ చేయించాడు ట్రై సైకిల్ ఇచ్చాం అన్న చందాన ఉంది అధికారి ప్రవర్తన..నడుస్తూ తిరుగుతున్న వ్యక్తి 80% డిఎంహెచ్ఓ పెన్షన్ ను ఎలా తీసుకుంటున్నాడు. ప్రభుత్వ అధికారులను మోసం చేస్తూ , అలానే తోటి వికలాంగులను మోసం చేస్తూ వికలాంగుల రాయితలను అనుభవిస్తున్న ఇతగాడి పై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర చేతులపై ఇచ్చిన బ్యాటరీ ట్రై సైకిళ్లను తీసుకున్న వ్యక్తి మచిలీపట్నం 10వ డివిజన్ కు చెందినవాడు . ఇతగాడు ఫేక్ సర్టిఫికెట్లపై డీఎంహెచ్ఓ పెన్షన్ 80 శాతం వికలాంగుల కు అందవలసిన 15 వేల రూపాయల పెన్షన్ ను ప్రభుత్వంను మోసం చేస్తూ తీసుకుంటున్నాడు అని తెలుస్తోంది. ఈ వ్యక్తి ఇటీవల బ్యాటరీ బండి కు దరఖాస్తు చేసుకోగా ఇతనికి బ్యాటరీ బండిని మంజూరు చేశారు. అయితే చక్కగా నడుస్తున్న వ్యక్తికి బ్యాటరీ బండి మంజూరు చేయటంపై కూటమి ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులపై అనేక మంది విమర్శలు చేస్తున్నారు. బ్యాటరీ బండితో నడుచుకుంటూ వెళ్లి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నాడని ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన విలేఖరికి 80 శాతం వికలాంగులా కోటలో పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి ఎలా నడుచుకుంటూ వెళ్తున్నాడో? స్థానికులకు అర్థం కావడం లేదు. బ్యాటరీ బండిని అమ్ముకోవడానికి తోసుకుంటూ వెళ్తున్న దృశ్యం కెమెరాకు చిక్కింది. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి పూర్తి విచారణ చేపట్టి అతనిపై ఉన్న డిఎంహెచ్ఓ పెన్షన్ రద్దు చెయ్యాలని నిజమైన వికలాంగులకు రావాల్సిన ట్రై సైకిలను పక్కదారి పట్టించిన ఇతనిపై చర్యలు



తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రెడ్డిగూడెంలో ఘనంగా సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం,.

**రైతులకు విశేష సేవలు అందించండి**
**మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత**

**రెడ్డిగూడెం జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలందించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. రెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం రెడ్డిగూడెంలో బుధవారం జరిగింది. చైర్మన్ గా ఉయ్యూరు సుబ్బారెడ్డి (టీడీపీ), సభ్యులుగా చేపలమడుగు కాంతారావు (జనసేన), బలగాని గోపి (బీజేపీ) బాధ్యతలు స్వీకరించారు. రెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొని త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్రామాల పరిధిలోని రైతులంతా ఈ సొసైటీలో సభ్యులైనందున అందరికీ తలలో నాలుకలాగా సేవలందించాలని నూతన కమిటీకి సూచించారు. రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు రుణాలు, సకాలంలో అందజేయాలని సూచించారు. వారికి రాయితీపై ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే ఎరువులు, విత్తనాలు, ఇతరత్రా సేవలు



అందుబాటులో ఉంచాలన్నారు. అన్నదాతలకు ఎటువంటి సమస్యలున్నా తక్షణమే స్పందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత

**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కార్యాలయంలో ఎల్.ఓ.సీ లను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ లు లబ్ధిదారులకు అందజేశారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి లను బుధవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , జనసేన నేతలు తిరుపతి అనూష, పోలిశెట్టి శివ కూటమి నేతలతో కలిసి అందజేశారు.42వ డివిజన్ భవానిపురం కు చెందిన భక్తుల రాము (37) వెన్నెముక సంబంధిత సమస్యతో బాధపడుతూ గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 1 లక్ష 60 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు అదేవిధంగా 37వ డివిజన్ సామరంగంచౌక్ కు చెందిన సామా బాలాజీ క్యాన్సర్ తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యవసర వైద్యం కీమో థెరపీ కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా రూ 6 లక్షల ఎల్. ఓ.సీ ను



అందజేశారు ..త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కూటమి నేతలు తిరుపతి అనూష, పోలిశెట్టి శివ,మంగళపురి మహేష్ , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పుప్పాల భవాని, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎవరిని గుడ్డిగా నమ్మొద్దు.-.మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలేజా



**మచిలీపట్నం జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మనం బాగా నమ్మిన వారే మోసం చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వస్తున్నాయని, ఎవరిని గుడ్డిగా నమ్మొద్దు అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలేజా పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్గత పిర్యాదుల విభాగం(ఐ సీ సి) ఆధ్వర్యములో మహిళల అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భముగా బుధవారం నిర్వహించిన వర్క్ షాప్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక మాధ్యమాలు ఉపయోగించుకుని కూడా కొందరు మహిళలను, యువతులను ట్రాప్ చేస్తున్నారని, వాటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్రమ రవాణా కు పురుషులు అతీతం కాదని, మానవ అవయువాలు సేకరణ కోసం ఎంతకైనా తెగించేందుకు వెనకాడని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళకు, యువతులకు సంబంధించిన అంశాలు తమ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారుల కు పిర్యాదు చేయడం అవసరమన్నారు.కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణా అనేది ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యగా తయారైందని, దీని పై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ వివి నాయుడు మాట్లాడుతూ మైనర్ బాలికల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ రవాణా పెరుగుతుందని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పులు ద్వారా అడ్డుకట్ట వేయడం సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. మార్పు ట్రస్ట్ నిర్వాహకురాలు సూఈజ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుండే మహిళలు ఎక్కువగా అదృశ్యం అవుతున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, వారిలో నలభై శాతం మంది ఆచూకీ లభ్యం కావడం లేదు అని వివరించారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడారు. సహాయ ఆచార్యులు డా. ఎం శ్రావణి, డా. సుజాత, డా.సుశీల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలేజా ను ఘనంగా సత్కరించారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీసిటీ ఎండీ అభినందనలు



**తిరుపతి: జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతం అయినందుకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హర్షం వెలిబుచ్చారు. ఈ ప్రయోగం ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి పంపడంలో ఘన విజయం సాధించినందుకు, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అధ్యక్షులు డా. వీ. నారాయణన్, షార్ డైరక్టర్ ఏ.రాజరాజన్, షార్ శాస్త్రవేత్తలు మరియు ఇతర ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. జీఎస్ఎల్వీ ద్వారా మరొక అత్యాధునిక ఉపగ్రహాన్ని నింగిలోకి పంపడం ద్వారా అంతరిక్ష రంగంలో అసమాన విజయం ఇస్రో సాధించటం దేశానికి గర్వ కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయోగం, అంతరిక్ష రంగంలో భారత్-అమెరికా దేశాల పరస్పర సహకారంలో ఒక మైలు రాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# నూతన యూనిమోని కార్యాలయంను ప్రారంభించిన జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి.





**మచిలీపట్నం జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం రేవతి సెంటర్ నందు యూనిమోని ఫైనాన్షియల్స్ నూతన శాఖను సంస్థ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 315 శాఖలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 శాఖల తో ఫారిన్ ఎక్స్ఛేంజ్ , విదేశాలకు డబ్బులు పంపించే సౌకర్యం, టూర్స్ అండ్ ట్రావెల్స్ సౌకర్యం లను కస్టమర్లకు అందిస్తున్నామన్నారు. అతి తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్స్ అందిస్తున్నామన్నారు. మచిలీపట్నం వినియోగదారుల కోసం యూనిమోని సరికొత్త టెక్నాలజీ తో నూతన హంగులతో నూతన కార్యాలయం ఏర్పాటు చేశామని అన్నారు. రేవతి సెంటర్ లో పాత సిటిజన్ కోపరేటివ్ బ్యాంక్ స్థానంలో నూతన యూనిమోని కార్యాలయం ఏర్పాటు చేశామని తెలిపారు. మచిలీపట్నం ప్రజలు, యూనిమోని కస్టమర్లు ఈ సదా అవకాశాన్ని ఉపయోగించ ుకోవాలని కోరారు. అనంతరం సామాజిక సేవలో భాగంగా సోషల్ రెస్పాన్సిబిలిటీ తో మచిలీపట్నం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిమోని సంస్థ మచిలీపట్నం బ్రాంచ్ మేనేజర్ కే హరిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూమి స్వభావాన్ని బట్టి ఎరువులు వాడండి

**చేజర్ల మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు**



**చేజర్ల జూలై 30 (వార్తాప్రభ)** రైతులు తమ పొలాలలో జీలుగా జనము పిల్లి పెసర లాంటి పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా నేల సారన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు అన్నారు. మండలంలోని ఏటూరు నాగులవెల్లటూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి స్వభావాన్ని బట్టి అనుకూల మైన పంట సాగుకు ఎరువులు వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా రసాయన ఎరువులు వాడకం తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు వాడాలని తెలిపారు.అలాగే పచ్చి రొట్టె ఎరువులు రైతులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఇమ్రాన్ శ్రీను రైతులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి నాయకులు




**విజయవాడ పశ్చిమ జులై 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంచుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని నార్త్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కే స్రవంతి రాయ్ అన్నారు. గాంధీనగర్ లోని చిట్టూరి హైస్కూల్లో బుధవారం నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో నాయకత్వం ప్రతి వ్యక్తికి అవసరమైన ప్రాధాన్యమైన నైపుణ్యం అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వల్ల వారు భవిష్యత్తులో సమర్థవంతమైన పౌరులుగా, బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగగలుగుతారన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పరిసరాలు, అవకాశాలు, ప్రేరణ ద్వారా అభివృద్ధి చెందుతాయన్నారు. విద్యాసంస్థలు విద్యార్థుల్లో ఈ లక్షణాలను గుర్తించి, అభివృద్ధి చేసేందుకు తగిన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ప్రిన్సిపాల్ పి. హారిక మాట్లాడుతూ వివిధ రకాల కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములను చేయటం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు తమ పాఠశాల కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో ఇటీవల నూతనంగా ఎంపిక జరిగిన స్కూల్ హౌస్ లీడర్లు, వివిధ యూనిట్ లీడర్లు, హౌస్ కెప్టెన్ లకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటిస్తూ ఏసీపీ సుజాత రాయ్ వారికి బ్యాడ్జిలు అందించారు. స్కూల్ వైస్ ప్రెసిడెంట్ యు వి పుల్లారావు, సెక్రటరీ డి సుజాత, ట్రెజరర్ జి గంగాధర్, హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, ఓంకార నరసింహం కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భవానిపురం 42 ప్లాట్స్ బాధితులకు అండగా ఉంటాం

**బాధితులు పక్షాన న్యాయం జరిగే వరకూ పోరాడుతాం**
**ఇప్పటి వరకు తెరవెనుక... ఇకపై తెరపైకి ప్రత్యక్ష కార్యాచరణ దిశగా జలీల్ ఖాన్**
**మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ హామీ**



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని జోజి నగర్,ఆర్టీసీ సుబ్బారావు 42 ప్లాట్ల యజమానులు అధైర్యపడొద్దని, వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ స్పష్టం చేశారు..ఇప్పటి వరకు తెరవెనుక ఉండి నడిపించిన జలీల్ ఖాన్ బుధవారం తెరపైకి వచ్చి ప్రత్యక్ష కార్యాచరణ దిశగా అడుగులు వేస్తున్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, టీడీపీ నాయకులు మైలవరపు కృష్ణ, కూటమి నేతలతో కలిసి 45 వ డివిజన్ జోజి నగర్ లోని 42 ప్లాట్ల బాధితులకు సంఘీభావం తెలిపి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ మాట్లాడుతూ….. గతంలో విశాఖ ,హైదరాబాదు లాంటి నగరాలలో పేదలను మోసం చేసే సంస్కృతి ఉండేదని అలాంటి నీచ సంస్కృతి విజయవాడ నగరంలో కూడా మొదలైందన్నారు . పేదలు, మధ్యతరగతి ప్రజలు చెమటోడ్చి ప్లాట్లు కొనుగోలు చేసుకుని, ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటుంటే, కొంతమంది వ్యక్తులు రాజకీయం ముసుగులో పేదల ఆస్తిని దక్కించుకోవాలని అడ్డదారులు తొక్కుతున్నారని కూటమి ప్రభుత్వం అక్రమార్కులను ప్రోత్సహించదన్నారు.జోజి నగర్ లో ఉన్న 2 ఎకరాల 15 సెంట్లు సుమారు రూ 100 కోట్లు విలువ చేసే స్థలాన్ని కబ్జా చేసేందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేష్ మంత్రిగా ఉన్నప్పుడు మజీద్ అనే వ్యక్తి కొంతమంది ఫేక్ సొసైటీ దస్తావేజులు తయారుచేసి దొంగతనంగా రిజిస్ట్రేషన్లు చేయించారన్నారు. 2022 లో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ను బాధితులు కలిసినప్పటికీ వారికి న్యాయం జరగలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు న్యాయం చేయలేని వారు ఇప్పుడు బాధితులకు సంఘీభావం తెలపడం హాస్యాస్పదమన్నారు. అమాయకులైన, 42 కుటుంబాలు 300 మంది పేద ,మధ్య తరగతి ప్రజలు గత 28 రోజులుగా తమకు దక్కవలసిన ప్లాట్ల కొరకు న్యాయపరంగా ఆందోళన చేస్తున్నారని , వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని భరోసానిచ్చారు.పశ్చిమలో ఇటువంటి నీచ సంస్కృతికి చోటు లేదన్నారు.దందాలు, చందాలు లేకుండా రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి పాలన ఉందని బాధితులకి ఆయన అండగా ఉన్నారని తెలిపారు. ఇటీవల బాధితులు ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసినప్పుడు వారికి న్యాయం జరిగేలా సానుకూలంగా స్పందించారని తెలిపారు . బాధితుల విషయంలో సుప్రీంకోర్టు ఎస్ .ఎల్ .పీ ( స్పెషల్ లీవ్ పిటిషన్ ) ను అంగీకరించడం , అడ్వకేట్ నెంబర్ ను కేటాయించడం హర్షణీయమన్నారు. పశ్చిమ ప్రజలు కూడా బాధితుల పోరాటానికి మద్దతు తెలుపాలన్నారు .ఖాళీ స్థలాలను కబ్జా చేసే కోట్లు దండుకునే ముఠాపై పోలీసు యంత్రాంగం దృష్టి సారించాలన్నారు . ఇప్పటికే నగర కమిషనర్ రాజశేఖర్ బాబును, కలెక్టర్ ను కలిసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న పశ్చిమాన్ని కబ్జాల పేరుతో అలజడి సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని జలీల్ ఖాన్ హెచ్చరించారు.. మీడియా మిత్రులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 42 మంది బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జలీల్ ఖాన్ కోరారు..అక్రమార్కులనే ధ్యేయంగా కొందరు వ్యక్తులు పేద మధ్యతరగతి ప్రజల నుంచి నుంచి కోట్ల విలువైన భూమిని కొట్టేయడానికి పన్నాగం పన్నారని టిడిపి సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ పేర్కొన్నారు.. ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, కలెక్టర్, కమిషనర్ కు తెలియజేశామన్నారు.. జోజి నగర్ బాధితులకు న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు రాంపల్లి శ్రీనివాస్, సయ్యద్ సలీం, ప్రసాదం బాబు, పత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ భవన నిర్మాణానికి కామినేని రాంగోపాల్ 50 వేల సహాయం.

**ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేత.**



**కైకలూరు జూలై 30 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, వరాహ పట్నం గ్రామానికి చెందిన, కామినేని వెంకటరత్నం(మునసాబు) కుమారులు కామినేని రాంగోపాల్ అంబేద్కర్ బాలయోగి భవన నిర్మాణానికి తన వంతు సాయంగా 50,000 రూపాయలు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, కైకలూరు దళిత నాయకులు 50,000 అంబేద్కర్ బాలయోగి భవనంకు అందజేసిన కామినేని రాంగోపాల్ వర్మను అభినందించి, పూలదండలతో సత్కరించి సన్మానించారు. తర్వాత దళిత నాయకులు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మత్తె సూరిచంద్రరావు,వీరాబత్తిన సుధా, భుజబలపట్నం టిడిపి నాయకులు శ్రీకాంత్, కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్, పళ్లెం తాతారావు,పాట్రిక్ పాల్, గుమ్మాకు రవి, వాసుపల్లి రమేష్, వరిగంజి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.


## ఇంటికి ఇంటికి సంక్షేమం-అభివృద్ధి ముఖ్యమంత్రి లక్ష్యం-జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం,జూలై 30(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9 వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి అందజేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు జరుగుతున్నాయని,ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తెలియపరిచారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుందని, త్వరలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు, మైలవరం నియోజవర్గం పరిశీలికులు దారునాయక్, కొండపల్లి వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు,పులి దాసు, మేడ శ్రీనివాస్, దొడ్డకుల శ్రీనివాస్,మరియు స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణానదికి వరద పెరిగే అవకాశం

**నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వెంకటేశ్వర్లు**




**ఇబ్రహీంపట్నం, జూలై 30(వార్తా ప్రభ ప్రతినిధి):** కృష్ణానది పరివాహక ప్రాంతాలలో బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో ఉన్న పులిచింతల, నాగార్జున సాగర్ నుండి నీరు విడుదల చేయబడతాయి. కావున బుధవారం ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో కృష్ణానది వరద పెరిగే అవకాశం ఉంది. కాబట్టి తీర ప్రాంత ప్రజలు అప్రమంతంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆకాశమే హద్దుగా అవగాహనా కార్యక్రమాలు

**సెల్ఫ్ డిఫెన్స్ పై మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పై విధ్యార్థినీ విధ్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు, శక్తి టీం బృంధాలు.**







**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు, బాలికల యొక్క రక్షణ కొరకు కల్పించబడుతున్న మహిళా చట్టాలను గురించి ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగర పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మహిళలకు, విధ్యార్థినీ విధ్యార్థులకు శక్తి యాప్, 112 (అత్యవసర సేవలు), 1930 (సైబర్ మోసాల నివేదికల కోసం), 1098 (బాలల హెల్ప్‌లైన్), 181 (మహిళల హెల్ప్‌లైన్), 1073 (ట్రాఫిక్ సమాచారం కోసం), 101 (ఫైర్ ఎమర్జెన్సీ) వంటి కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించాలనే సదుద్దేశంతో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత , మహిళా పోలీసు స్టేషన్ ఎ.సి.పి. టి.దైవ ప్రసాద్ పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం బృంధాలు, మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు మరియు బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాల గురించి శక్తి యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.కె.ఆర్.గౌతమ్ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు ఆపద సమయాలలో ఏ విధంగా తమని తాము రక్షించుకోవాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ( సెల్ఫ్ డిఫెన్స్) గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, ఈవ్ టీజింగ్ చేయడం వలన కలిగే నష్టాల గురించి, ఎల్.హెచ్.ఎం.ఎస్., సి.సి.కెమెరాల వలన ఉపయోగాలు, సోషల్ మీడియా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి మరియు నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పొక్సో యాక్ట్ గురించి, డైయల్ 112 , మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అదే విధంగా శక్తి టీం బృంధాలు నగరంలోని వివిద ప్రదేశాలలోని మహిళలకు, యువతులతో మాట్లాడి శక్తి యాప్ అనేది అక్రమార్కుల పాలిట ఆయుధంగా మారుతుందని, మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు యువతులకు శక్తి యాప్ వలన ఉపయోగాలను తెలియజేసి వారి ఫోన్ లలో శక్తి యాప్ లను డౌన్ లోడ్ చేయించడం జరిగింది.

## వీధి వ్యాపారస్తులు వ్యాపారం చేయాలంటే కచ్చితంగా గుర్తింపు కార్డు ఉండాలి

**● వీధి వ్యాపారస్తుల సర్వేలో పాల్గొన్న అందరికీ గుర్తింపు కార్డులు జారీ ● వీధి వ్యాపారస్తుల సర్వేకి ఆఖరి గడువు ఆగస్టు 5 ● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వీధి వ్యాపారస్తులు వ్యాపారం చేయాలంటే కచ్చితంగా గుర్తింపు కార్డు ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో టౌన్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీధి వ్యాపారస్తుల సర్వేకు ఆఖరి గడువు ఆగస్టు 5, 2025 అని, సర్వేలో పాల్గొన్న వారికే ఐడి కార్డులు జారీ చేయబడునని, ఐడి కార్డులు ఉంటేనే వీధిలో వ్యాపారం చేయుటకు అనుమతి ఇవ్వబడునని టౌన్ వెండింగ్ కమిటీ తీర్మానం చేశారు. నగరంలో గల అన్ని రోడ్లను సర్వే చేసి వీధివిక్రయిదారులు వ్యాపారం చేసుకునేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. ప్రతిరోడ్డులో అంబులెన్స్, ఫైర్ వాహనాలు వెళ్ళుటకు నిర్ణీత స్థలాన్ని వదిలి మిగిలిన ప్రదేశాన్ని వీధివిక్రదారులకు వ్యాపార నిమిత్తం కేటాయించాలని తీర్మానించారు. నగరపాలక సంస్థ లో గల ప్రతి బోర్డులో ఉన్న అన్ని సచివాలయాల్లో గల ప్రతి రోడ్డును సర్వే చేసి వాటిలో గ్రీన్, రెడ్ మరియు యెల్లో జోన్ల మార్కింగ్లను చేయాలని అన్నారు. మురుగు కాలువపై ఆక్రమణలు చేసి పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలిగి చేసే వీధి వ్యాపారస్తులను తొలగించాలని అన్నారు. ఈట్ స్ట్రీట్ నందు వీధి విక్రయదారుల కొత్త జాబితా తీసుకొని వ్యాపారం చేసుకునేందుకు విలువ స్థలం నిర్దేశించారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, వెండింగ్ అసోసియేషన్ మెంబర్లు, ప్లానింగ్ వెల్ఫేర్ శానిటేషన్ సెక్రటరీల సమన్వయంతో ప్రతి వీధిని సర్వే చేసి జోన్ల వారీగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ మరియు టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ ధ్యానచంద్ర అన్నారు. వీధివిక్రయదారులు తమ వ్యాపారం నిమిత్తం ప్లాస్టిక్ బ్యాగులను వినియోగించవద్దని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని లేనిచో జరిమాన వేధించాలని అన్నారు. వారికి ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ఎలా ఉంటుంది వాటి వల్ల కలిగే అనర్థాలు పర్యావరణహితమైన వస్తువులను వాడాలన్న అవగాహన సదస్సును నిర్వహించి, వలలో చైతన్యం నింపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ మరియు టౌన్ వెండింగ్ శర్వాని మూర్తి, టౌన్ వెండింగ్ కమిటీ కన్వీనర్ మరియు ప్రాజెక్టు ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, వీధి వ్యాపారస్తులు షేక్ సబీర్, కంకిపాటి రత్నకుమారి, పిల్లి నాగమల్లేశ్వరి,ఎం కృష్ణ మూర్తి డి.సి.పి (ట్రాఫిక్), తదితర్లు , పాల్గొన్నారు.

## జీడి పరిశ్రమలు తెరవకపోతే నిరవధిక ధర్నా



**పలాస, జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** జీడి పరిశ్రమలు సోమవారం నుంచి తెరవక పోతే కాష్యూ అసోసియేషన్ హాల్ (పిసిఎంఎ) ముందు నిరవధిక ధర్నా చేపడతాతమని కాష్యూ లేబర్ యూనియన్ అధ్యక్ష, కార్య దర్శులు అంబటి కృష్ణమూర్తి, ఎన్.ఈశ్వరరావు ప్రకటించారు. కార్మికులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జీడి పరి శ్రమల ఒడిదుడుకులు పేరుతో పరిశ్రమల యాజ మానులు రెండు వారాలు బంద్ చేపడుతున్నట్లు యూనియన్‌కు గత నెల 29న లేఖ ఇచ్చారని తెలిపారు. ఒక వారం మాత్రమే బంద్ చేపట్టా లని కోరినా, నేటికీ పరిశ్రమలు తెరవడం లేదన్నారు. దీంతో కార్మిక కుటుం బాలు ఇబ్బం దులు ఎదుర్కొం టున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బంద్ ముందు రోజు యాజమానులు ఎక్కువ బస్తాల జీడిపిక్కలను బాయిలింగ్ చేశారని చెప్పారు.

## బిజెపి జగ్గయ్యపేట పట్టణ ప్రధాన కార్యదర్శిగా నల్లబోతు శివ నియామకం



**జగ్గయ్యపేట జూలై 30 (వార్తప్రభ)**భారతీయ జనతా పార్టీ జగ్గయ్యపేట టౌన్ ప్రధాన కార్యదర్శిగా నల్లబోతు శివ నాగ మల్లేశ్వరరావు నియమిస్తూ జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు యాంపొంగు రాజా శివకు నియామక పత్రం అందజేశారు. శివ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ బలోపేతానికి తనకి పట్టణ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పెద్దలు సీనియర్ నాయకులు కీసర రాంబాబు మరియు మన్నె శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. శివ అనేక సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గతంలో వరదలు వచ్చిన సమయంలో బాధితులకు అండగా నిలబడ్డ యువ నాయకులు శివ కి టౌన్ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగాఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపాగా ప్రఫుల్ల శ్రీకాంత్ అభినందనలు తెలియజేశారు. పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు శివకి అభినందనలు తెలియజేశారు.

## ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం,జూలై (వార్తా ప్రభ ప్రతినిధి):** జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజా హితమే లక్ష్యంగా పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచించారు. గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ లో పెద్దపీట వేయడం శుభపరిణామమన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వసంత ను కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. గౌరవాధ్యక్షుడు ఎం.నాగేశ్వర రావు, నూతన అధ్యక్షుడు పి.గిరి కుమార్, కార్యదర్శి బి.డేవిడ్ రాజు, కోశాధికారి పి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎన్.సురేష్ లను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.కె.బాషా, కార్యవర్గ సభ్యులు ఎస్.నాగరాజు, సిహెచ్.మురళి, ఆర్.క్రాంతి కుమార్, యు.ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' పథకంపై అవగాహనా సదస్సు



**తిరుపతి:జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంపై అవగాహనా సదస్సును శ్రీసిటీలో నిర్వహించారు. యువతకు ఉపాధి లక్ష్యంగా ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ ప్రోగ్రామ్ అని కూడా పిలిచే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2024%-%25 బడ్జెట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించింది. దీని పట్ల అవగాహన పెంచడం, సమర్థవంతంగా అమలు చేసేలా ప్రోత్సహించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.ఇందులో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కు చెందిన ఉన్నతాధికారులు, శ్రీసిటీలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అధికారులు పథకంపై సమగ్ర వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తయారీ రంగంలో భారీగా ఉద్యోగాల సృష్టి, కంపెనీ యాజమాన్యాలు మరియు కొత్త ఉద్యోగులకు అందించే ఆర్థిక ప్రోత్సాహకాల గురించి హైలైట్ చేశారు. ఉపాధిని ప్రోత్సహించడానికి రూపొందించిన వేతన-సంబంధిత ప్రోత్సాహకాలను, తప్పనిసరి నమోదు ఆవశ్యకత గురించి వివరించారు. ఇంకా ఈ పథకం క్రింద లభించే వివిధ ప్రయోజనాలను సమర్థవంతంగా, పారదర్శకంగా పంపిణీ చేయడానికి ఆధార్-ఆధారిత ప్రత్యక్ష బదిలీ వినియోగాన్ని విశదీకరించారు. తయారీ రంగ యాజమాన్యాల కోసం రూపొందించిన ప్రత్యేక నిబంధనలను కూడా వివరించారు. అదనపు ప్రావిడెంట్ ఫండ్ కేంద్ర కమిషనర్ వీరభద్ర స్వామి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-%×% (కడప) రవితేజ రెడ్డి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-%××% (తిరుపతి) సతీష్ కుమార్, ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సమావేశం ప్రారంభంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ సమావేశంలో పాల్గొన్న అధికారులు, పరిశ్రమల ప్రతినిధులను సాదర స్వాగతం పలుకగా, , శ్రీసిటీ హెచ్‌ఆర్ ప్రతినిధి వి.శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించారు. మరియు అందరూ పరస్పర చర్చల్లో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించారు. సుమారు 60 మంది పరిశ్రమ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు. ఈ తరహా పలు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ తమకు తగు ప్రోత్సాహం అందిస్తున్న శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు

**ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్**

**ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం**

**వెట్టిచాకిరి రాష్ట్ర సదస్సులో.. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**





**హైదరాబాద్ :జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటుందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి



**తొర్రూర్ జూలై 30 (వార్తా ప్రభ)** డివిజన్ కేంద్రమైన తొర్రూరులో కస్తూర్బా గాంధీ స్కూల్ లోని నాన్ టీచింగ్ అదనపు సిబ్బందిని వెంటనే నియమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. కనీసం వేతనం 26000 ఇవ్వాలని జూలై 31న జిల్లా కేంద్రాలలో జరుగు ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కస్తూర్బా గాంధీ స్కూల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్లో కస్తూరిబా గాంధీ స్కూల్లో 200 మంది విద్యార్థులకు నూతన మెనూ అమలు చేయాలంటే అదనపు వర్కర్ కావాలని అన్నారు. కస్తూరిబా గాంధీ స్కూల్స్లో నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయక అనేక సంవత్సరాలు గడిచిందని అన్నారు. స్కూల్ అఫ్ డైరెక్టర్ రేట్లో జిల్లాలలో అవసరాలను బట్టి పోస్టులను భర్తీ చేసుకోవచ్చు అని చెబుతుంటే జిల్లా కలెక్టర్,డీఈవో,డిటిసిడబ్ల్యూ లు మాత్రం స్పందించడం లేదని ఆలోచించారు. నాన్ టీచింగ్ సిబ్బంది పని ఒత్తిడితో ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, అనేకమంది పనులు మానుకుంటున్నారని రవి ఆవేదన వ్యక్తం చేశారు. వారి వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు. 2016లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును నేటి ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై 31న జిల్లా కేంద్రంలోని ప్రదర్శన ధర్నా జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం టియుసిఐ రాష్ట్ర కమిటీ నిర్ధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధరావత్ విమల, విజయ, లక్ష్మి,వెంకటమ్మ, యకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చలానాలు

**- ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు**



**ఇబ్రహీంపట్నం, జూలై 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వ్యతిరేక మార్గంలో ప్రయాణిస్తున్న వారికి సీసీ కెమెరాలు ఉపయోగించి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ సిస్టం ద్వారా చలానాలు నమోదు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'మమ్మల్ని ఎవరూ చూడట్లేదని రాంగ్ రూట్ లో వెళ్లే వారికి' ట్రాఫిక్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి చలానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు సీఐ ఎ.చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రాంగ్ రూట్ లో ప్రయాణించే అవకాశం ఉన్న ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించకుండా సక్రమమైన మార్గంలో సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జిల్లా కో ఆర్డినేటర్ గా రజనీ

**ఉత్తర్వులు జారీ చేసిన ఫౌండర్ అధ్యక్షులు వెంకటాచారీ**

**జగిత్యాల:** (వార్తా ప్రభ ప్రతినిధి)తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జగిత్యాల జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ గా జగిత్యాలకు చెందిన దాసరి రజనీ నియామకమయ్యారు.ఈ మేరకు సంస్థ ఫౌండర్ అధ్యక్షులు, చైర్మన్ చింతపట్ల వెంకటాచారి రజనీ నీ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ రజనీ మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హెూల్డర్ అయినటువంటి ఫౌండర్ చైర్మన్ చింతపట్ల వెంకటాచారి స్థాపించడం జరిగిందని, మారిషస్ ప్రధానమంత్రి చేతుల మీదుగా 2012లో రికార్డ్స్ ఆవిష్కరణ జరిగిందని అన్నారు

# సామాజిక సేవ అంటే ఆర్థిక సాయమే కాదు

**సరైన మార్గదర్శనం ద్వారా కూడా మార్పు తేవొచ్చు**

**సమాజంలో ఒంటరిగా అభివృద్ధి చెందలేం**

**సమష్టిగా అడుగు ముందుకేస్తేనే సానుకూల ఫలితం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** "సామాజిక సేవ అంటే కేవలం ఆర్థికసాయం చేయడమే కాదు... మన చుట్టూ ఉండే వారి అవసరాలను అర్థం చేసుకోవడం, వారికి మద్దతు ఇవ్వడం, సరైన మార్గదర్శనం చేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడం" అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మానవ జీవితంలో సమాజమే కీలకమని, ఒంటరిగా కాకుండా సామూహికంగానే అభివృద్ధి చెందగలమన్నారు. బుధవారం గౌలిదొడ్డిలోని బ్రాహ్మణ సదనం లో సెంటర్ ఫర్ బ్రాహ్మిణ్ ఎక్స్ లెన్స్(సీబీఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "సమాజానికి మనం ఎంత ఇస్తే, అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుంది. అది ధనం రూపంలో కాకపోయినా, ఆత్మ సంతృప్తి రూపంలో, ఆశీర్వాదాల రూపంలో తిరిగి వస్తుంది. ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం నాకు ఎల్లప్పుడూ సంతృప్తినిచ్చే అంశం" అని చెప్పారు. "ఒక్కరిగా మనమేం సాధించలేం. అదే సమష్టిగా అడుగు ముందుకేస్తే అసాధ్యం అంటూ ఏదీ ఉండదు. వర్తమానంలో సమాజం పట్ల మన బాధ్యతలు ఏమిటి, భవిష్యత్తుకు ఎలా మార్గదర్శనం చేయగలమో తెలుసుకొని ఆ దిశగా పని చేయాల్సిన అవసరం మనందరిపై ఉంది" అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. "బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో కొందరూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ సంస్థ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయించాం. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇస్తాం. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బ్రాహ్మణుల సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేస్తున్నా" అని వివరించారు. "విద్యా, ఉపాధి రంగంలో బ్రాహ్మణ యువతను అత్యున్నత స్థాయికి చేరేలా మార్గ నిర్దేశం చేస్తున్న సీబీఈ సేవలు స్ఫూర్తిదాయకం. ఈ సంస్థ ద్వారా సమాజం కోసం తమ వంతుగా పాటు పడుతున్న రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతాధికారులు, ఇతర నిపుణుల కృషి అనిర్వచనీయం. ఈ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సహకారంతో ఈ సంస్థ ద్వారా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. సీబీఈ ద్వారా సివిల్స్ కోసం సిద్ధమవుతున్న అయిదు మంది అభ్యర్థుల బాధ్యతను స్వీకరించేందుకు ముందుకొచ్చిన ప్రణీత్ కన్ స్ట్రక్షన్స్ అధినేత నరేందర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వాణీ దేవి, పురాణం సతీష్ కుమార్, వాలంటే టెక్నాలజీస్ సీఈవో, కో ఫౌండర్ విజయ్ వొద్దిరాజు, ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఎస్ రావు, వేణుగోపాల చారి, ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఐవైఆర్ కృష్ణారావు, జ్వాలా నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న మహా పూర్ణాహుతి, ఆలయ ప్రవేశం

**- ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున**







**విజయవాడ, జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఈ నెల 31వ తేదీ గురువారంతో ముగియనున్నాయని ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున బుధవారం తెలిపారు. సుమారు 5,000 మందికి అన్న ప్రసాద వితరణతో కార్యక్రమం ముగియనున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహెూత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని.. బుధవారం సాయంత్రం విశేష మహాశాంతి తిరుమంజనం, ధాన్యాధివాసం మరియు సర్వదైవత్య హెూమాలు జరిగినట్లు తెలిపారు. 31వ తేదీన మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, కుంభాత్ బింబ సమారోహణం, కళావాహనం, ప్రథమ కళార్చనము, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు జరుగుతాయని.. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు. కావున భక్తులందరూ ఈ విశేష హెూమాలు, స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం వితరణను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తిరుమల తిరుపతి దేవస్థానం తరపున కోరుతున్నట్లు మల్లికార్జున తెలిపారు.

# 2టౌన్ ఎస్సై ని కలసి సత్కరించిన మాజీ కౌన్సిలర్ కే చంద్రశేఖర్ నాయకులు...

**బెల్లంపల్లి, జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి పట్టణ 2టౌన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎసై సి హెచ్ కిరణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన 10 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్10వ వార్డు లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించి పరిష్కారం కోసం కృషి చేయాలనీ కోరినట్లు తెలిపారుఈ కార్యక్రమం లో 10వార్డు నాయకులు సంగం రమేష్ గుర్రం నర్సయ్య . మల్లేష్. అత్తు పాల్గొన్నారు...

# తుంగతుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

**యాదాద్రి భువనగిరి, జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ కామెంట్స్ దశబ్దకాలంగా కాంగ్రెస్ బీసీలను మోసం చేసింది ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన కనుండి బీసీలను సంవత్సరం నుండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు పోతామన్నాడు ఇప్పుడు కొత్తగా ఢిల్లీ మాట చెప్తుండు ఒక బీసీ బిడ్డ గా మీకు రిక్వెస్ట్ చేస్తున్న మరియు డిమాండ్ చేస్తున్నా మీరు వెళ్లే ఢిల్లీ దీక్ష తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చేంతవరకు తిరిగి రాకండిమీరు బీసీలను ఇంకా మోసం చేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చెయ్యాల్సి వస్తుంది

# ప్రభుత్వ భూములను కాపాడాలి - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి వద్ద వినతిపత్రం సమర్పణ**

**మల్కాజిగిరి, జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను కబ్జాలకు గురికాకుండా కాపాడాలని, అవి ప్రజా ఉపయోగానికి వస్తూ అభివృద్ధికి దోహదపడేలా వినియోగించాలన్న అభిప్రాయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వ్యక్తం చేశారు.బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పలు అభివృద్ధి అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని ఖాళీ ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, సంఘ భవనాల ఏర్పాటుకు భూముల కేటాయింపుపై వివరణాత్మకంగా తెలియజేశారు.ఆరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కోసం స్థలాలు కేటాయించాలన్నారు. ఆయా కేంద్రాల నిర్మాణానికి నిధులు సిద్ధంగా ఉన్నాయనీ, భూములు ఇవ్వగలిగితే వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మల్టీపర్పస్ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రంథాలయాలు, స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సూచించారు.సర్వే నెంబరు 844, 278, 171, 582, 583 ప్రాంతాల్లో ఉన్న ఖాళీ భూములను గుర్తించి, వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా కేటాయించాలని కోరారు. హిల్టాప్ కాలనీలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని మహిళా భవనంగా లేదా అంగన్వాడీ కేంద్రంగా మార్చాలని సూచించారు.అల్వాల్ జొన్న బండలో ప్రైవేటు వ్య క్తులు ప్రజల స్థలాలను ఆక్రమించి అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారని, అక్కడ కొత్త నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని పేర్కొన్నారు. మౌలాలిలో వక్ఫ్ భూముల్లో నమోదులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బ్రాహ్మణ వర్గం కోసం ప్రత్యేకంగా సంఘ భవనం ఏర్పాటు చేయాలని, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు వినియోగించేలా స్థలం ఇవ్వాలని అభ్యర్థించారు. పేద మహిళలకు జీవనోపాధి కల్పన కోసం కుట్టు మిషన్లు అందించాలని సూచించారు.గతంలో ఇచ్చిన దరఖాస్తులపై ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించిందని, అక్కడి నుండి చర్యల నివేదిక రావాల్సిందిగా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, యాదగిరి గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రాజు, విజయ్ శేఖర్, జనార్ధన్, అరవింద్, అరుణ్, విజయ్, ఉష శ్రీ, సూర్యకుమారి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్‌కి కొత్త ఎస్‌హెచ్‌ఓగా ఆంజనేయులు..

**కీసర, జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** కీసర పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఎచ్ఓ (ఇన్స్పెక్టర్)గా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును కీసర మండల అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా విధులు నిర్వహించాలని, అందరికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. నూతన ఎస్ఎచ్ఓ పాలనలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, గోధుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య, మండల కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్, కీసర గ్రామ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం బాల్ రాజ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం

**ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్**

**ఆసిఫాబాద్ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. గురువారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని, ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ పథకం వంటి సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వివాహం అయినవారు

# బేసిక్ ధరను నిర్ణయించేందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్**

**నారాయణపేట జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించేందుకు బేసిక్ ధర నిర్ణయించాలని అందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ భునిర్వసితుఇల సంఘం జిల్లా అధ్యక్షులు మచందర్ డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా బుధవారం రోజు భూనిర్వాసితుల దీక్ష శిభిరంకు ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు .రైతు తన భూమిని ప్రాజెక్టుకు సంతోషంగా ఇచ్చే విధంగా ప్రభుత్వం పరిహారం అందించాలని అన్నారు .ప్రాజెక్టు వ్యయం 4500 కోట్ల రూపాయలు అని అంచనా వేసిన ప్రభుత్వం భూనిర్వాసితుల మాత్రం అరకొర పరిహారం అందించెందుకు మనసు ఒప్పడం లేదా అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కొంత ఆలస్యమైతే కాంట్రాక్టర్లకు ప్రాజెక్టు వ్యయం పెంచే ప్రభుత్వాలు భూ నిర్వాసితులకు కాన్సెంటు అవార్డు పేరుతో అతి తక్కువ పరిహారం ఏకారముకు 14 లక్షల రూపాయాలు ఇచ్చీ రైతు కోర్టుకు వెళ్లకుండా కాళ్ళకు బంధాలు వేస్తున్నారని విమర్శించారు. తరాలుగా సాగు చేసుకుంటున్న తమ భూమిని ప్రాజెక్టుకు అప్పజెప్తున్న రైతు భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. 16వ రోజు రిలే నిరాహార దీక్షలలో కాచ్వార్ , ఎర్నాగన్ పల్లి గ్రామాల నిర్వాసితులు కలాల్ రాజు, నగేష్ గౌడ్,బస్వరాజ్ గౌడ్,రఘురెడ్డి, తిమ్మారెడ్డి, రాఘవేందర్ రెడ్డి కూర్చున్నారు

# నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు స్పందించాలి - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● విద్యుత్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే.. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పనులను వివరించిన అధికారులు..



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాము వివరించారు. నిర్లక్ష్యానికి తావులేకుండా విద్యుత్ సమస్యలపై స్పందించాలంటూ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. టిడ్కో కాలనీ నుండి గుడ్లవల్లేరు మండలం కౌతవరం సబ్ స్టేషన్ వరకు 13 కిలోమీటర్ల మేర రూ.2.20 కోట్లతో 33కె.వి. నూతన విద్యుత్ లైన్ నిర్మాణం పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. నందివాడ మం॥లో ప్రత్యేక పరిస్థితుల వల్ల అక్కడి గ్రామాల్లో అధికంగా విద్యుత్ సమస్యలు అధికంగా నెలకొన్నాయన్నారు. ఈ క్రమంలో అక్కడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కోటి 40 లక్షల నిధులతో నూతన విద్యుత్ లైన్లు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల విద్యుత్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని 56 లక్షల నిధులతో గుడివాడ పట్టణంలో ఐదు, నందివాడ మండలం లక్ష్మీనరసింహ పురంలో ఒక హెవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా లో వోల్టేజీ సమస్యల నిర్మూలనకు నందివాడ మం॥లో 34 లక్షల నిధులతో మరో ఆరు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తితే ప్రజావేదిక కార్యాలయం దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఎలక్ట్రికల్ డీ.ఈ. శ్రీనివాసరావు, టౌన్ ఎలక్ట్రికల్ ఏ.డి. బాపిరాజు, గుడ్లవల్లే ఏ.డి. కిరణ్, ఏ.ఈ.లు ఉష, బ్రహ్మానందరావు, కుమార్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై విడిచిన ఆవుల యజమానులకు జరిమానాలు -మునిసిపల్ కమీషనర్ మనోహర్..

**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘంలో బుధవారం మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్.. 3వ వార్డులో ఉన్నటువంటి బందుల దొడ్డిని విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బందుల దొడ్డిలో గల ప్రాథమిక సౌకర్యాలు అయినటువంటి వాటర్ మోటార్, లైట్స్ & సీ.సీ కెమెరాలు వంటివి శనివారం సాయంత్రం కల్లా ఫిక్స్ చేయమని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించడం జరిగింది మరియు సోమవారం నుండి ఆవుల యజమానులు ఎవరైనా రోడ్లపై విడిచిపెట్టినచో వాటిని బందుల దొడ్డికి తరలించమని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వారికి చెప్పడం జరిగినది. బందుల దొడ్డికి తరలించాక ఒక్కో ఆవుకి రూ॥ 10000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు.

**మురికినీటి శుభ్రపరిచేటప్పుడు ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన.. :** మధ్యాహ్నం జాతీయ సఫాయి కరంచారీ విత్త మరియు అభివృద్ధి సంస్థ వారిచే నమస్తే పథకం క్రింద మురికినీటి శుభ్రపరిచే ప్రమాదకర పద్ధతులను నివారించడంపై వర్క్ షాపులు కండక్ట్ చేసి సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు, బస్టాండ్ & రైల్వే స్టేషన్లో పనిచేసే వర్కర్లకు, పబ్లిక్ టాయిలెట్ వర్కర్లకు అండ్ వివిధ వ్యాపార సంస్థలలో వర్క్ చేసే వర్కర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. తదుపరి కమీషనర్ మనోహర్ శానిటేషన్ సిబ్బందితో మీటింగ్ కండక్ట్ చేసి గార్బేజ్ వలనరబుల్




పాయింట్స్ ఎలిమినేషన్, డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని షాపులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని మరియు రోడ్లపై వదిలే ఆవుల యజమానులకు నోటీసులు జారీ చేయాలని పలు అంశాలపై అధికారులకు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే రాము స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందిస్తా - యువనేత సయ్యద్ జబీన్

● ఐదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న 11 వార్డు పరిధిలో త్రాగునీటి సమస్యకు ఎమ్మెల్యే రాము చొరవతో పరిష్కారం..

**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రజల సమస్యలను తనవిగా భావిస్తూ, ప్రజలు కష్టాలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గొప్ప వ్యక్తని టిడిపి యువ నేత సయ్యద్ జబీన్ అన్నారు. బుధవారం 11వ వార్డు ప్రజలతో కలిసి సయ్యద్ జబీన్ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ టిడిపి కార్యాలయంలో గతంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో గుడివాడ 11 వార్డులోని అజీస్ ఖాన్ వీధి, హరిజన కాలనీ, బంటుమిల్లి రోడ్డు ప్రాంతాల్లో ఫ్రాగినీటి సమస్యను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా త్రాగునీటి ఇబ్బందులతో 11 వార్డులోనే కాక చుట్టుపక్కల ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని ఈ సందర్భంగా జబీన్ అన్నారు. సమస్య గుర్తించిన కొద్ది రోజుల్లోనే వార్డు పరిధిలోని త్రాగునీటి పైప్ లైన్లకు ఎమ్మెల్యే రాము కృషితో ఇంటర్ కనెక్షన్ లను ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా త్రాగునీటి కష్టాలకు పరిష్కారం లభించినట్లు అయిందని సయ్యద్ జబీన్ అన్నారు.



రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టిస్తూ.. మా ఒక్క వార్డుకే కాక గుడివాడ పట్టణంలోని అన్ని ప్రాంతాల ప్రజల సమస్యలపై స్పందిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ధన్యవాదాలు తెలిపారు. రాము లాంటి మంచి వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం నాలాంటి యువతకు గర్వకారణమని యువనేత సయ్యద్ జబీన్ పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగ సంఘ రాష్ట్ర నేత దారం బదిలీని ఖండించిన

## - వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు..

● బదిలీ నిలుపుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రకటన

● ఆర్టీసీ ఉద్యోగ సంఘాలలో రాజకీయ కక్షలు సరికాదన్న నాయకులు..

**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** పిటిడి వైయస్సార్ ఎంప్లాయ్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దారం ఏడుకొండలు బదిలీను ఖండిస్తూ.. గుడివాడ ఆర్టీసీ డిపోలో అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఏడుకొండలు బదిలీ నిలుపుదల చేయాలని గేట్ మిట్ నిర్వహించిన ఉద్యోగులు, ఎర్ర రిబ్బన్లు ధరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఒక కార్మికుడిని బదిలీ చేయాలంటేనే యూనియన్ నాయకులతో సంప్రదింపులు చేసే అధికారులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ స్థాయిలో ఉన్న ఏడుకొండలను నిబంధనలకు విరుద్ధంగా గన్నవరం బదిలీ చేయడం దారుణమని ఖండించారు. రాష్ట్ర నాయకుడి పరిస్థితి ఇలా ఉంటే, మన గతి ఏంటనీ ఉద్యోగులు అభద్రత భావంలో ఉంటూ ఆందోళన చెందుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై స్పందిస్తే, ఇతర సంఘాలతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధమని, అలాకాకుండా ఓ నాయకుడి పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ, రాజకీయ పార్టీల అండతో అక్రమ బదిలీలు చేయడం సరికాదన్నారు. నిబంధనకు విరుద్ధంగా జరిగిన ఈ బదిలీను వెనక్కి తీసుకోకుంటే,



రాష్ట్రస్థాయి ఆందోళన చేస్తామంటూ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి సివికే రావు, జోనల్ నాయకులు రామారావు, మదన్ మోహన్ రావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేలు, డిపో చైర్మన్ ఎం. సుబ్బారావు, డిపో నాయకులు ఎల్ఆర్ బాబు, కే ఎన్ రాజు, కేఎస్ నారాయణ, కేహెచ్ఎస్ రావు, నరేష్, కేఎస్ నారాయణ, పీ.బాబాజి, డిపో క్యాషియర్ జెవి రావు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ఎన్టీఆర్ స్టేడియం లిఫ్టర్‌కు గోల్డ్ మెడల్

● నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన చంద్రకళను అభినందించిన స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు..



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** కర్ణాటకలోని దవనగిరి ప్రాంతంలో జరిగిన నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారిని సిరా చంద్రకళ 75 కేజీల విభాగంలో 215 కేజీల బరువును ఎత్తి గోల్డ్ మెడల్ సాధించి చెత్తా చాటింది. జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన లిఫ్టర్ చంద్రకళను ఎన్టీఆర్ స్టేడియం కార్యాలయం లో కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులను తయారుచేసే గనిగా రూపాంతరం చెందిన ఎన్టీఆర్ స్టేడియం ప్రతిభగల క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి క్రీడాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ముఖ్యమైన సీనియర్ విభాగంలో పాల్గొన్న చంద్రకళ జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం గుడివాడకే రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. చంద్రకళ అంతర్జాతీయ పోటీలలో కూడా పాల్గొనేలా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రోత్సహిస్తామని పేర్కొన్న యలవర్తి శ్రీనివాసరావు, క్రీడల అభివృద్ధి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, కోచ్ వెంకటేశ్వరరావు, స్టేడియం మేనేజర్ యమ్. సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారం ఉందని వీర్రవిగితే.. తురకా పరిస్థితులే వస్తాయి..

● కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు హెచ్చరిక..




**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వంలో అధికార అహంకారంతో ఇష్టారీతిన చెలరేగిపోయి మాచర్ల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అక్కడకి వెళ్ళిన తెలుగుదేశం పార్టీ నాయకులు బొండా ఉమా, బుద్ధ వెంకన్న లను చంపే ప్రయత్నం చేసిన పిన్నెల్లి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్ ను అరెస్ట్ చేస్తున్న సమయంలో కిషోర్ భార్య పోలీస్ జీప్ కి అడ్డంపడి వీరంగం చేయడం చాలా సిగ్గుచేటని కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు అన్నారు. బుధవారం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ.. నీ భర్త రోడ్ల మీద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినపుడో హత్యా ప్రయత్నాలు చేసినపుడో, హత్యలో చేసినపుడో నువ్వు ఇదే తరహాలో నీ భర్తకి అడ్డం పడి ఉంటే ఈరోజు ఈ దిక్కుమాలిన పరిస్తితి వచ్చి ఉండేది కాదని పేర్కొన్నారు. ఆరోజు వైఎస్సార్సీపీ మొత్తం నీ భర్త ను హీరో అన్నారు. మరి ఈరోజు వారందరూ ఎక్కడ ఉన్నారు.. నువ్వొక్కదానివే దిక్కుమాలిన పరిస్థితిలో రోడ్డు మీద ఉన్నావు ఒక్కడు కూడా రాకపోవడం శోచనీయమన్నారు. అందుకే అధికారం మదంతో వీర్రవీగితే ఈ రకమైన పరిస్థితులే వస్తాయని రాజకీయ నాయకులు గుర్తుపెట్టుకుంటే మంచిది అని నాగరాజు హితవు పలికారు.

# లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో మెడివ్యాలి హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరం






**హనుమాన్ జంక్షన్,జూలై 30 (వార్తాప్రభ) :** విద్యార్థులకు చిన్ననాటి నుండి ఆరోగ్యం పై అవగాహన అవసరమని డాక్టర్ పవన్ సీతారాం అన్నారు. రేమల్లె లోని విజ్ఞాన్ స్కూల్లో లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో మెడివ్యాలి హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పవన్ సీతారాం (చిన్నపిల్లల వైద్యులు), డాక్టర్ వినీల, డాక్టర్ స్పందన, డాక్టర్ హర్ష 212మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చాక్లెట్లు లాంటి జంక్ ఫుడ్లను దూరంగా ఉంచాలని, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరిక దృఢత్వం పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పూర్ణచంద్రరావు, క్లబ్ కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,జూలై 30 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 11 కెవి టౌన్ ఫీడర్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. రేపు అనగా జూలై 31, గురువారం ఉదయం 08:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చింతలపేట, రాంనగర్, సొసైటీ పేట, పాత గన్నవరం, కొత్తపేట,ఇస్లాంపేట, శేష సాయి గార్డెన్, బీబీ గూడెం రోడ్డు, బిబి గూడెం, స్లేట్ స్కూల్ ఏరియా, గొల్లనపల్లి ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# చిన్నారి జయాన్ష్ కు ప్రముఖుల ఆశీస్సులు



**చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 30 (వార్తాప్రభ) :** చల్లపల్లి మండలం పాగోలు పంచాయతీ మేకావారిపాలెంలో బుధవారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు మనుమడు, తెలుగు యువత మండల నాయకుడు, యువ పారిశ్రామికవేత్త గుత్తికొండ వంశీకృష్ణ - శ్రీజ దంపతుల తనయుడు జయాన్ష్ అన్నప్రాసన వేడుక ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ లతో పాటు పలువురు అధికార అనధికార ప్రముఖులు విచ్చేసి జయాన్ష్ కు శుభాశీస్సులు అందచేశారు.

# వాసవి జాగృతి క్లబ్, గుడివాడ వారిచే మొదటి జత నేత్రాల సేకరణ



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** మంగళవారం సాయంత్రం గుడివాడ గీతా భవన్ రోడ్డ్ లో గల లక్ష్మీ గణపతి జనరల్ స్టోర్స్ అధినేత అచ్యుత సత్యనారాయణ (69సం॥) గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలిసినా నేత్రదాన ప్రోత్సాహకులు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు వారి కుటుంబ సభ్యులైన భార్య రత్నకుమారి కుమారులు గురునాథం, రామకృష్ణ, ప్రసాద్ మరియు అన్న ఆంజనేయులు అనుమతితో ఎల్. వి. ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ టెక్నీషియన్ సాయి ద్వారా నేత్రాలు సేకరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ పాల్గొని ఎల్. వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సర్టిఫికెట్ వారి కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ సందర్భంగా గాదె మోహన్ బాబు మాట్లాడుతూ వీరి వద్ద సేకరించిన నేత్రాలు మరో ఇద్దరికి చూపు ప్రసాదించగలరని తెలియజేశారు. అంతర్జాతీయ అధ్యక్షులు తిరువీధి వేణుగోపాల్ ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించిన క్లబ్ అధ్యక్షుని అభినందించారు.

# భారత ఉపరాష్ట్రపతి పదవి గవర్నర్ దత్తాత్రేయకు ఇవ్వాలి - యాదవ సంఘం డిమాండ్




**గిద్దలూరు,జూలై 30 (వార్తాప్రభ) :** భారత ఉపరాష్ట్రపతి పదవి గవర్నర్ దత్తాత్రేయకు ఇవ్వాలని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య యాదవ్ సూచనల మేరకు మరియు గిద్దలూరు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పదవికి మన దత్తాత్రేయ కి అవకాశం ఇవ్వాలని బిజెపికి గిద్దలూరు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీనివాస్ యాదవ్ లు డిమాండ్ చేసారు. బిజెపికి సీనియర్ నేత బండారు దత్తాత్రేయ యాదవ్ కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి మరియు కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీష్ ధనకడు రాజీనామా చేయడంతో ఆ పదవికి బిజెపి సీనియర్ నేత , హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ని ఉపరాష్ట్రపతి పదవికి నియమించవలసిందిగా బిజెపి ప్రభుత్వాన్ని కోరటంమైనది ఇందు గాను ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమికి ప్రభుత్వానికి మద్దతిస్తామని యాదవ్ సంఘం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎన్ పేరయ్య యాదవ్, గంగయ్య యాదవ్, వేల్పుల మహేంద్ర యాదవ్, ఎస్ అల్లూరయ్య యాదవ్, ఉమామహేశ్వరరావు యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొట్లా రామారావు



**మైలవరం,జూలై 30 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రకాశం జిల్లా కు చెందిన సీనియర్ నాయకులు బొట్లా రామారావు ను నియమించారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం తాడేపల్లి లోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయం లో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని బొట్లా రామారావు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా బొట్లా రామారావు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శి గా నియామకం చేసి నన్ను గౌరవించారన్నారు. నేను శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కి అహర్నిశలు శ్రమిస్తానని, మరలా మిమ్ములను ముఖ్యమంత్రి ని చేసుకునేటందుకు పార్టీ కార్యకర్తలు, ప్రజలతో మమేకమై మన పార్టీ ని బలోపేతం చేసి మంచి ఫలితాలు సాధించే విధంగా పార్టీ ఆదేశాలు, పెద్దల సూచనల మేరకు ప్రణాళికా బద్ధంగా పనిచేస్తానని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి మనస్ఫూర్తిగా తన ఆశీస్సులు ఉంటాయని శుభాకాంక్షలు చెప్పారు.



గుడివాడ -మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో ది. 27-08-2025నుండి 04-09-2025వరకు వార్షిక శ్రీ గణపతి నవరాత్ర మహోత్సవములు జరుగు సందర్భముగా ఈ రోజు అనగా ది. 30-07-2025 (బుధవారం) ఉదయం 11-00లకు దేవస్థానం కార్యాలయము నందు టెండర్ కం కొటేషన్లు తెరిచినా సందర్భముగా కార్యనిర్వాహ్నాధికారి యార్లగడ్డ వాసు, తనిఖీ అధికారి సుధాకర్, ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, వికుర్తి పోతురాజు, వీరమాచనేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సాసుపల్లి శారద, ముళ్ళపూడి రమణమూర్తి లు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :**

